RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 274 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

ఆదివారం 12, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మండలి డిప్యూటీగా బండప్రకాశ్

**అసెంబ్లీ కార్యదర్శికి నామినేషన్ పత్రాలు**

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవికి ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులుకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. బండ ప్రకాశ్ వెంట మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధానాచారి, ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తదితరులు ఉన్నారు. మండలి

మిగతా... 2లో







## ఆగని... ఆర్తనాదాలు

- ఎటుచూసినా భీతావహ పరిస్థితులే దర్శనం
- టర్కీ, సిరియాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు
- శిథిలాల తొలగింపుతో బయటపడుతున్న శవాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజామంటలు): భూకంపం వచ్చి ఆరు రోజులైనా.. ఇంకా టర్కీ, సిరియాలో హృదయ విదారక పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా శిథిలాల దిబ్బలు.. సామూహిక ఖననాలు.. బాధితుల రోదనలు.. వేలాది మంది శిథిలాల కింద సాయం కోసం ఎదురుచూస్తున్నారు. సహాయక చర్యలు ఎప్పటికి పూర్తవుతాయో తెలీదు. కానీ శిథిలాలను తొలగించే కొద్దీ శవాలు బయటపడుతుంటడం అత్యంత బాధ కలిగిస్తోంది. శిథిలాలను తవ్వేకొద్దీ శవాలు.. అయినవారిని పోగొట్టుకున్న వారి ఆర్తానాదా లతో.. టర్కీ, సిరియాలో పరిస్థితులు

మిగతా... 2లో

## త్రిపురలో హింసకు చెక్ పెట్టాం

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

అగర్తల,ఫిబ్రవరి11(ప్రజామంటలు): బీజేపీ అధికారంలోకి వచ్చాకే త్రిపురలో హింసకు చెక్ పడిందని ప్రధాని మోదీ అన్నారు. దలై జిల్లా అంబసలో బీజేపీ తరపున ఎన్నికల



ప్రచారంలో పాల్గొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడ్డ తరువాత త్రిపుర అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. మరోసారి త్రిపురలో బీజేపీ

మిగతా... 2లో

## సింగరేణి అవకతవకలపైనే తొలి విచారణ

- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,ఫిబ్రవరి11(ప్రజామంటలు): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ తొలి సంతకం చేస్తామని

మిగతా... 2లో





## హైదరాబాద్‌లో అట్టహాసంగా ఈ కార్ రేసింగ్

- భారీగా పోటెత్తిన రేసింగ్ అభిమానులు
- వాహన పార్కింగ్ లేకపోవడంతో ఆందోళన
- ఈ కార్ రేసింగ్ కోసం సచిన్ రాక
- క్రికెటర్లు, సినిమా సెటబ్రిటీలు కూడా చేరిక
- ఆనందంగా ఈ కార్ రేసింగ్ పోటీలు
- అసౌకర్యాలు ఉన్నమాట నిజమేనన్న కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫార్ములా ఈ కార్ రేస్ హైదరాబాద్‌లోప్రారంభమైంది. గంట 25 నిమిషాల పాటు ఈ రేసు జరగనుంది. దీనిని చూసేందుక పెద్ద ఎత్తున ప్రేక్షకులు తరలివచ్చారు. ఇక విదేశీ సందర్శకులు సైతం పోటెత్తారు. ఏకంగా 7వేల మంది ఫార్ములా ఈ క్వాల్గి÷యింగ్ రేస్ చూసేందుకు వచ్చారు. ఇక క్రికెట్ దిగ్గజం.. సచిన్ టెండూల్కర్ సైతం ఈ రేస్‌ను చూడటానికి రావడం విశేషం. సినీ ప్రముఖులు కూడా పలువురు ఇక్కడకు వచ్చారు. హుస్సేన్‌సాగర్ తీరంలో ఈ ఈవెంట్ జరుగుతోంది. గంటకు 300 కిలోమీటర్ల మెరుపు వేగంతో దూసుకుపోయే ఫార్ములా ఈ కార్ల విన్యాసం చూసేందుకు హైదరాబాద్ నగర వాసులు పెద్ద ఎత్తున రేసింగ్ జరిగే ప్రదేశానికి చేరుకున్నారు. మొత్తం 22 మంది రేసర్లు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈవెంట్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు జరిగాయి. ప్రస్తుతం ఫార్ములా ఈ ప్రాక్టిసింగ్ రేస్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి మెయిన్ రేస్ ప్రారంభం అయ్యింది. ఈ రేస్ కారణంగా ఎన్టీఆర్ మార్గ్, సచివాలయం, మింట్ కాంపౌండ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, తెలుగుతల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు విధించారు. రేసింగ్ చూసేందుకు 21 వేల మందికి సీటింగ్ ఏర్పాటు చేశారు. అయితే ఈ రేసింగ్‌ను చూడటానికి వచ్చిన అభిమానులకు వెహికిల్ పార్కింగ్‌కు స్థలం కేటాయించక పోవడంతో వచ్చిన




వారు తీవ్రనిరాశకు గురయ్యారు. ఎంతో ఉత్సాహంగా ఈ రేసింగ్ చూసేందుకు వచ్చిన అభిమానులకు వెహికిల్ పార్కింగ్ తలనొప్పిగా మారింది. ఈ రేసింగ్ నిర్వహణలో గందరగోళం నెలకొంది. టికెట్ కొనుగోలు చేసినా వెహికిల్ పాస్ కావాలంటూ ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వద్ద ప్రేక్షకులను పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో టికెట్లు కొన్న రేసింగ్ అభిమానులు అయోమయంలో పడ్డారు. మరోవైపు కార్ పార్కింగ్‌కు నిర్వహకులు స్థలం కేటాయించక పోవడంతో సమస్యలు తలెత్తాయి. తమ వెహికిల్స్‌ను ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితిలో అభిమానులు సతమతమయ్యారు.

మిగతా... 2లో

## శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

- అంతర్గ భద్రతలో సవాళ్లు ఎదుర్కొంటున్నాం
- ఉగ్రవాద మూలాలను అణిచి వేస్తున్నాం
- శాంతిభద్రతల పరిరక్షణలో టెక్నాలజీయే కీలకం
- ఐపిఎస్‌ల పాసింగ్ ఔట్ పరేడ్‌లో హోంమంత్రిఅమిత్ షా

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): దేశంలో శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. గత ఎనిమిదేళ్లలో వామపక్ష తీవ్రవాదాన్ని అడ్డుకోవడంతో పాటు పీఎఫ్‌ఐ ఉగ్రవాద సంస్థను నిషేధించామని చెప్పారు. హైదబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమిలో 74 వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరై ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.



ఐపీఎస్ పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పొందిన ఐపీఎస్‌లకు అభినందనలు తెలియ జేశారు. ప్రజాప్రతినిధులు ఐదేళ్లకోసారి ఎన్నికవుతారని కానీ ఐపీఎస్‌లకు 30 నుంచి 35ఏళ్ల పాటు అధికారం ఉంటుందన్నారు. ప్రతీ ఐపీఎస్ తన బాధ్యతను

మిగతా... 2లో

## ప్రణాళికాబద్ధంగా నగర అభివృద్ధి

**దేశానికి ఎకనమిక్ ఇంజన్‌గా హైదరాబాద్**

- రూ.985.45 కోట్లతో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి
- మెట్రో కారిడార్ విస్తరణకు కేంద్రం అడ్డంకి
- అసెంబ్లీలో పలు ప్రశ్నలకు మంత్రి కెటిఆర్ సమాధానం



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రజామంటలు): దేశంలోనే హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని.. దేశానికి ఈ నగరం ఎకానమిక్ ఇంజిన్‌గా మారిందని మంత్రి కెటిఆ అన్నారు. ఇటువంటి నగరానికి చేయూత నివ్వాల్సిన కేంద్రం మొండిచెయి ఇస్తుందన్నారు. హైదరాబాద్‌లో రూ.985.45 కోట్లతో వ్యూహాత్మక నాలాల అభివృద్ధి చేపట్టామని మంత్రి కేటీఆర్ అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 35 పనులకు 11 పూర్తిచేశామన్నారు. పరిసర మున్సిపాలిటీల్లో 21 పనులకుగాను 2 పూర్తిచేశామన్నారు. నగరంలో వందేండ్ల క్రితం నిర్మించిన నాలాలే ఉన్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. నాలాలపై 28 వేల మంది పేదలు ఇండ్లు కట్టుకున్నారని చెప్పారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎస్ఎన్‌డీపీ) దేశంలో ఏ నగరంలోనూ లేదని వెల్లడించారు. ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. తొలిదశలో అన్ని ప్రాంతాలకు సమప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. కొన్ని పూర్తికావడంతో.. ఎల్బీనగర్‌లోని కొన్ని కాలనీల్లో గత

మిగతా... 2లో

## సమకాలిన ప్రపంచాన్ని యువత అర్థం చేసుకుని శాంతి, సంఘీభావంతో జీవించాలి

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): సమకాలిన ప్రపంచాన్ని యువత అర్థం చేసుకోవాలని, రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక, ఇతర సామాజిక అంశాలపై యువత అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వనస్థలిపురంలోని ' ఎం ' గ్రాండ్ హోటల్లో జరిగిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర తృతీయ మహాసభలో వినోద్







కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ కులాలు, మతాల పేరిట మనుషుల మధ్య వైశమ్యాలను పెంచుతున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, ముఖ్యంగా యువతకు పిలుపునిచ్చారు. మనుషుల మధ్య ఆర్థిక వైశ్యామ్యాలు లేని మానవ సమాజం కోసం యువత కంకణం కట్టుకోవాలని వినోద్ కుమార్ అన్నారు. శాస్త్ర విజ్ఞానం మానవత్వానికి పరిష్కారం చూపుతోందని, దేశ భవిష్యత్తు యువతపై

మిగతా... 2లో

## ప్రజానాడి



## తెలంగాణ సచివాలయ ప్రారంభం వాయిదా

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ సచివాలయాన్ని సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఫిబ్రవరి 17న ప్రారంభం చేయాలనుకున్నారు. అయితే ఇంతలో తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దీంతో ఎలక్షన్ కోడ్ ఉండడంతో సచివాలయం ప్రారంభోత్సవాన్ని వాయిదా

మిగతా... 2లో

## కేంద్రపథకాల పేర్లు మారిస్తే నిధులు కట్

**కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయ హెచ్చరిక**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజామంటలు): కేంద్రపథకాల పేర్లు మార్చొద్దని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ రాష్ట్రాలను హెచ్చరించారు. కొన్ని రాష్ట్రాలు నిబంధనలు, షరతులను ఉల్లంఘించి హెల్త్ అండ్ వెల్ నెస్

మిగతా... 2లో





## అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడడమా?

**ఆరోపణలు చేసే ముందు డెట్టాల్‌తో మూతి కడుక్కోండి**

**లోక్‌సభలో ఘాటుగా సమాధానం ఇచ్చిన నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11(ప్రజామంటలు): అవినీతి గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ సభ్యులు డెట్టాల్‌తో మూతి కడుక్కోవాలని కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై అవినీతి ఆరోపణలు చేస్తోన్న కాంగ్రెస్ సభ్యులపై లోక్‌సభలో విరుచుకుపడ్డారు. తమపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ నాయకులు తమ

మిగతా... 2లో

## తెలంగాణ సచివాలయ
# ప్రారంభం వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

వేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. త్వరలోనే కొత్త సచివాలయం ప్రారంభోత్సవానికి సంబంధించిన కొత్త తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. కాగా సచివాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ముందస్తు ఏర్పాట్లు చేసింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టినందున అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. సచివాలయం ప్రారంభోత్సవం తర్వాత పరేడ్‌గ్రౌండ్‌లో భారీ సభను కూడా నిర్వహించాలని తలపెట్టారు. ఈ సభకు సంబంధించి తమిళనాడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రులు స్టాలిన్, హేమంత్ సోరెన్, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ తదితరనేతలకు ఆహ్వానాలు కూడా అందాయి. అయితే ఇంతలోనే సచివాలయం ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో 3 పట్టభద్రులు, 2 ఉపాధ్యాయ, 8 స్థానిక సంస్థల స్థానాలు, తెలంగాణలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.తెలంగాణ నూతన సచివాలయం ప్రారంభోత్సవం వాయిదా పడింది. నిజానికి తెలంగాణ ప్రభుత్వం నూతన సచివాలయ నిర్మాణాన్ని ఆఘమేఘాల మీద పూర్తి చేసింది. తెలంగాణలో సయ్యద్ అస్సాన్ జాఫ్రి ఎమ్మెల్సీ పదవి కాలం ముగిస్తున్న నేపథ్యంలో నోటిఫికేషన్ వెలువడింది. తెలంగాణలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి పరిధిలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా నూతన సచివాలయం ప్రారంభోత్సవం వాయిదా పడింది. ప్రారంభోత్సవానికి సంబంధించిన కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణ సర్కార్. ప్రారంభోత్సవం అనంతరం భారీ సభను
నిర్వహించాలని సైతం భావించారు. దీనికి సంబంధించి ప్రముఖుల ఆహ్వానాలు సైతం పూర్తయ్యాయి. తమిళనాడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రులు స్టాలిన్ , హేమంత్ సోరెన్, బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ తదితర ప్రముఖులకు ఆహ్వానాలు సైతం అందాయి. ఇంతలోనే ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో సచివాలయం ప్రారంభోత్సవం వాయిదా వేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆరోజు జరగాల్సిన బహిరంగ సభపై మాత్రం బిఆర్ఎస్ ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# ఆగని... ఆర్తనాదాలు

(మొదటి పేజీ తరువాయి)

భీతావహంగా కనిపిస్తున్నాయి. భూకంపం ప్రభావంతో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య గంట గంటకూ.. పెరుగుతూనే ఉంది. ఇప్పటికే 23వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారిక లెక్కలే చెప్తున్నాయి. టర్కీలో 20,213 మంది ప్రాణాలు కోల్పోయినట్టు గుర్తించారు. మరో 77,711 మందికి పైగా గాయాలయ్యాయి. ఇక సిరియాలో 3,553 మంది మృతి చెందారు. శిథిలాలు తవ్వుతున్నకొద్దీ, బయటపడుతున్న మృతదేహాలను సామూహికంగా సమాధి చేస్తున్నారు. 1990 తర్వాత ఇంత పెద్ద విపత్తు ఇప్పుడే సంభవించింది. భూకంపంతో ఇంతమంది చనిపోవడం 20 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి అంటున్నారు. సహాయక చర్యలు పూర్తయ్యే సరికి ఈ లెక్కలు ఎక్కడివరకూ వెళ్తాయో.. ఇంకెంత మంది ప్రాణాలు పోతాయో అనేది ఊహించడానికి భయం వేస్తోంది.సిరియాలో సుమారు 5.3మిలియన్ మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులుగా మారారు. టర్కీలోనూ లక్షలాది మంది గూడు కోల్పోయారు. 6 రోజులుగా రోడ్ల మీదే గడుపుతున్నారు. తిండీ, తిప్పలు లేక.. అయిన వారిని పోగొట్టుకుని.. తీవ్ర దుఃఖంలో మునిగిపోయి ఉన్నారు. వారి ధీన స్థితిని చూసి తట్టుకోలేని కొందరు రెస్టారెంటు ఓనర్లు.. ఆహారం అందిస్తున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికీ ఆహారం అందిస్తుంది వారే. నిరాశ్రయులుగా మారిన వారిని పునరావాస కేంద్రాలకు తరలించడంతో పాటు.. అదె ఇళ్లను చూపించడం లాంటి కార్యక్రమాలను చేపట్టాయి అక్కడి ప్రభుత్వాలు.


శిథిలాల తొలగింపుతో బయటపడుతున్న శవాలు

శిథిలాల దిబ్బలు.. బాధితుల రోదనలు.. సాయం కోసం ఎదురుచూపులు.. టర్కీ, సిరియాలో ఎక్కడా చూసినా హృదయ విదారక పరిస్థితులే కన్పిస్తున్నాయి. శిథిలాలను తొలగించే కొద్దీ శవాలు బయటపడుతుంటడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. భూకంపం ప్రభావంతో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య గంట గంటకూ.. పెరుగుతూనే ఉంది. ఇప్పటికే 24వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. మొత్తం 95 దేశాలు టర్కీ సిరియాను ఆదు కునేందుకు ముందుకొచ్చాయి. 60 దేశాలకు చెందిన 7వేల మంది సిబ్బంది టర్కీలో రెస్క్యూ పనుల్లో నిమగ్న మయ్యారు. మరో 19 దేశాల నుంచి రెస్క్యూ టీంలు టర్కీకి వస్తున్నాయి. టర్కీలో భూకంప ప్రభావిత ప్రాంతాలలో సేవలందించేందుకు ఇండియా 'ఆపరేషన్ దోస్త్' చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్ప టికే రెస్క్యూ టీమ్ ను, ఆర్మీ డాక్టర్లను, మందులు, అత్యవసర సామగ్రిని కేంద్ర ప్ర భుత్వం టర్కీకి పంపించింది. టర్కీ ప్రజలకు ఇండియా ఎప్పటికీ అండగా ఉంటుందని మోడీ హామీ ఇచ్చారు.

# త్రిపురలో హింసకు చెక్ పెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకంతో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ అవుతోందని అన్నారు.. రైతులకు అన్ని పంటలకు కనీస మద్దతు ధర లభిస్తోందని అన్నారు. త్రిపురలో కాంగ్రెస్ , లెఫ్ట్ పాలనలో హింస తప్ప అభివృద్ధి జరగలేదని ప్రధాని విమర్శించారు.



బీజేపీ చెప్పిందే చేస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే ఈనెల 16వ తేదీన త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. అధికార బీజేపీ , కాంగ్రెస్-లెఫ్ట్ కూటమి మధ్య గట్టి పోటీ నెలకొందిఉంది. ఫిబ్రవరి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించి మార్చి 2వ తేదీన ఫలితాలు వెల్లడించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలా ఉంటే త్రిపురలో ఓ కొత్త పార్టీ ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రత్యేక గిరిజన రాష్ట్రం నినాదంతో ఏర్పడ్డ కొత్త పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. త్రిపుర రాజకుటుంబీకుడు ప్రద్యోత్ నేతృత్వంలో ఏర్పడ్డ పార్టీ కింగ్ మేకర్‌గా అవతరించే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. తిప్రా గిరిజన రాష్ట్రం నినాదంతో ఈ పార్టీ రంగం లోకి దిగింది. మరి త్రిపురలో ఎలాంటి మ్యాజిక్ జరగనుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# మండలి డిప్యూటీగా బండప్రకాశ్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ చైర్మన్ పదవికి ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్ పేరును బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఖరారు చేసిన విషయం తెలిసిందే.మండలి డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరించిన ఎమ్మెల్సీ నేతి విద్యాసాగర్ పదవీకాలం 2021, జూన్ 3న పూర్తయింది. దీంతో అప్పటినుంచి డిప్యూటీ చైర్మన్ పదవి ఖాళీగా ఉన్నది. ఈనేపథ్యంలో డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు శుక్రవారం నోటిఫికేషన్ వెలువడింది. ఆదివారం ఉదయం 10 గంటలకు శాసన మండలి ప్రారంభమైన తర్వాత డిప్యూటీ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను పూర్తిచేసయనున్నారు. అనంతరం బాధ్యతలు అప్పగిస్తారు.

# ప్రణాళికాబద్ధంగా నగర అభివృద్ధి


(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాలంలో ముంపు సమస్య కొంతమేర తగ్గిందని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో నాలాల అభివృద్ధి కొనసాగుతుందన్నారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత అంతా విజన్ ఉన్న వ్యక్తి కేసీఆర్ మాత్రమేనని చెప్పారు. హైదరాబాద్ నాలాలపై 28 వేల ఇండ్ల కబ్జాలు ఉన్నాయని.. నాలాల అభివృద్ధి చేయాలంటే 28 వేల పేదల ఇండ్లు కుల్చాల్సి వస్తుందన్నారు. అలా చేస్తే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు సహకరిస్తే నాలాలపై ఉన్న ఇళ్లను తొలగిస్తామన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం సహకరించడం లేదని చెప్పారు. ప్రతిపాదనలు పంపినా స్పందించడం లేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే మెట్రోలకే నిధులు ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోటీ 20 లక్షల మంది నివసిస్తున్న హైదరాబాద్‌కు నిధులు ఇవ్వడానికి కేంద్రానికి శత్రుదేశంపై పగబట్టినట్లుగా కేంద్రం తెలంగాణపై కక్షగట్టిందన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎస్ఎన్‌డీపీ, మెట్రో రైలు, చార్మినార్ పాదబాట అభివృద్ధి పనులకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. ఢిల్లీ మెట్రో అధికారులతో హైదరాబాద్ మెట్రో ఆడిటింగ్ చేయించామన్నారు. అమీర్‌పేట మెట్రో స్టేషన్ ఎంత కిక్కిరిసిపోతుందో అందరికీ తెలుసన్నారు. 80 శాతానికిపైగా తెలంగాణ పిల్లలే పని చేస్తున్నారని వెల్లడించారు. మెట్రో రైల్ విషయంలో కేంద్రం సహకరించడం లేదన్నారు. చెన్నై, బెంగుళూరు సహా ఇతర బీజేపీ పాలిత నగరాల్లో మాత్రం మెట్రో రైలుకు కేంద్రం సహకరిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. మూడేళ్లలో శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు మెట్రోను పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా మెట్రో రైలులో యాడ్స్ ఉండాలని కాంగ్రెస్ హయాంలో తీసుకున్న నిర్ణయమని చెప్పారు. మెట్రో ధరలు ఇష్టంవచ్చినట్లు పెంచితే ఊరుకోబోమని చెప్పారు. ఆర్టీసీతో సమానంగా ధరలు ఉండాలని మెట్రో అధికారులకు సూచించామని వెల్లడించారు. రూ.6250 కోట్లతో ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రోను మూడేండ్లలో పూర్తిచేస్తామన్నారు. హైదరాబాద్ అంటే చార్మినార్ అని అందరికీ తెలుసన్న మంత్రి.. పాతబస్తీకి మెట్రో పనులపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. హైదరాబాద్ సాంస్కృతిక వైభవాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని కేటీఆర్ అన్నారు. ఎన్ని అధునాతన భవంతులు వెలసినా హైదరాబాద్ ఆత్మ ఎప్పటికీ చెదిరిపోదన్నారు. గుల్జార్‌హౌస్, మీర్-ఆలం-మండి, ఆషుర్ ఖానాకు పూర్వవైభవం తీసుకొస్తున్నామని చెప్పారు. మదీనా నుంచి పత్తర్‌గట్టి వరకు పనులు పూర్తికావొచ్చా యన్నారు. పాతబస్తీలో సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టామని తెలిపారు. చార్మినార్ నుంచి దార్-ఉల్-ఉలం స్కూల్ వరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. హుస్సేనీ ఆలం నుంచి దూద్‌బౌలి వరకు విస్తరణ పనులు జరుగుతున్నా యన్నారు. హెరిటేజ్ భవంతుల పూర్వవైభవం కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని స్పష్టం చేశారు. 55 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిందేమిలేదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. 9నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 9 నెలల్లో పిల్లలు పుడతారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం కష్టమన్నారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుంచుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ బ్యాచ్‌లో అధికం శాతం టెక్నాలజీ బ్యాక్ గ్రౌండ్ వాళ్ళే ఉన్నారని.. రానున్న కాలంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అమిత్ షా చెప్పారు. 8ఏళ్ల క్రితం దేశం వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. ఎన్ఐఏ, ఎన్‌సీబీ లాంటి సంస్థల్ని విస్తృతపరుస్తున్నామని తెలిపారు. టెర్రరిజం , డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతామన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాలో బయట పడుతున్న ఉగ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేస్తున్నామన్నారు. సైబర్ త్రెట్ పెనుసవాలుగా మారిందన్నారు. ఉగ్రవాదాన్ని గతంలో ఒకే కోణం చూశాం కానీ




అంతర్గత ఆందోళనలతో అట్టుడుకిందని.. కానీ నేడు ఆ పరిస్థితి లేదని అమిత్ షా అన్నారు. 7 దశాబ్దాలుగా అంతర్గత భద్రత రంగంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నామని, ఈ పరిస్థితుల్లో 36 వేల మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. జమ్ము కాశ్మీర్ తీవ్రవాదం, ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదంతో సహా ఎన్నో సమస్యలు ఉండేవని.. అలాంటి సమస్యలన్నింటిని పూర్తిగా కట్టడి చేశామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జీరో టాలరెన్స్ విధానంపై పని చేశామన్నారు. అదే విధంగా 2005లో ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని 5వ స్థానంలోకి నిలబెట్టామన్న షా.. త్వరితగతి దాన్ని కూడా అధిగమించి మూడవ స్థానాన్ని చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఐపీఎస్‌లలో అధికం శాతం టెక్నాలజీ బ్యాక్ గ్రౌండ్ వాళ్ళు ఉన్నారని... రానున్న రోజుల్లో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 2005లో అర్థిక వ్యవస్థలో 11 స్థానంలో ఉన్న దేశాన్ని 5 వ స్థానంలో నిలబెట్టామన్నారు. అతి త్వరలో 3వ స్థానానికి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. శాసనవ్యవస్థ ద్వారా ఒక నాయకుడికి 5 సంవత్సరాలు మాత్రమే అవకాశం ఇస్తారని... కానీ ఐపీఎస్‌లకు 30 సంవత్సరాల పాటు అధికారం ఉంటుందన్నారు. రాజ్యాంగం తమ భుజస్కంధాలపై చాలా బాధ్యత పెట్టిందని... ప్రతి ఐపీఎస్ తన బాధ్యతను గుర్తుంచుకోవాలని అమిత్ షా సూచించారు. 8 సంవత్సరాల క్రితం దేశ అంతర్గత భద్రత ఆందోళనకరంగా ఉండేదన్నారు. జమ్ము కాశ్మీర్ తీవ్రవాదము, ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదంతో ఎన్నో సమస్యలు ఉండేవని అన్నారు. అయితే అలాంటి సమస్యలను పూర్తిగా కట్టడి చేసినట్లు చెప్పారు. జమ్ము కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఉగ్రవాదాన్ని అదుపులో పెట్టామన్నారు. పీఎఫ్ఐ లాంటి సంస్థపై రాష్ట్రాల పోలీసులతో కలిసి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఒక్క రోజులోనే భరతం పట్టామని అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ ద్వారా పోలీస్ ఇప్పుడు ఆర్థిక ఉగ్రవాదం కారణంగా వివిధ కోణాల్లో పరిశీలించాల్సి అవసరం ఉందన్నారు. ఆర్థిక ఉగ్రవదాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్థిక కేంద్రాల భద్రత ప్రాముఖ్యంగా ఉండాలన్నారు. ఆర్థిక నేరాలపై మరింత దృష్టి సారించాలన్నారు. ప్రతి ఆఫీసర్ ప్రజలకు జవాబు దారీగా ఉండాలని, అందుబాటులో ఉండాలని, అప్రోచబుల్‌గా ఉండాలని సూచించారు. స్థానిక భాష, భౌగోళిక పరిస్థితులపై అవగాహన పెంచుకుంటేనే ప్రజలకు న్యాయం చేయగలరని అన్నారు. 'ఎవరి ఒత్తిడికి తలొగ్గద్దు... ప్రతి పౌరుడికి న్యాయం చేయడమే మీ లక్ష్యం' అని స్పష్టం చేశారు. రానున్న 25 ఏళ్లులో భారత్ అగ్రగామిగా ఉండాలని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 74వ పాసింగ్ ఔట్ పరేడ్‌లో 195 మంది ట్రైని ఐపీఎస్‌లు శిక్షణ పొందారు. ఐపీఎస్‌లలో 166 ఇండియా, 29 మంది ఫారెనర్స్ ఉన్నారు. 37 మంది మహిళా ఐపీఎస్‌లు శిక్షణ పొందారు. ఇప్పటికే 46 వారాల కఠోర శిక్షణ పూర్తి అయ్యింది. మొత్తం ఫీల్డ్ ట్రైనింగ్‌తో కలిపి 105 వారాల పాటు శిక్షణ పొందారు. ఇండోర్, ఔట్ డోర్ కలిపి 17 విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందించారు. మరోవైపు ప్రతి ఏడాదికి మహిళా ఐపీఎస్‌లు పెరుగుతూ వస్తున్నారు.

ఈ బ్యాచ్‌లో అధికంగా ఇంజనేరింగ్, మెడికల్, సిఏ స్టూడెంట్స్ కూడా ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు ఏడుగురు ఐపీఎస్‌లను కేటాయించినట్లు అకాడమీ డైరెక్టర్ ఏఎస్ రాజన్ తెలిపారు. తెలంగాణకు ఐదుగురు, ఏపీ కాడర్‌కు ఇద్దరు చొప్పున అధికారులను కేటాయించడం జరిగింది. హైదరాబాద్ వాసి శేషాద్రిరెడ్డిని తెలంగాణకు కేటాయించారు. అవినాష్ కుమార్, శేషాద్రిరెడ్డి, మహేష్ బాబా సాహెబ్, శంకేశ్వర్, శివం ఉపాధ్యాయ తెలంగాణకు కేటాయించగా... ఏపీకి పంకజ్ కుమార్ మీనా, అంకిత్ మహవీర్‌లను కేటాయించారు.

## సింగరేణి అవకతవకలపైనే
# తొలి విచారణ

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారు. సింగరేణి ఆధీనంలో ఉన్న గనులను ప్రైవేటుకు అప్పగించి 25వేల కోట్ల దోపిడికి యత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయొద్దని పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీశామన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న అధికారి సీఎండీగా ఉండటానికి వీల్లేదన్న రేవంత్.. రెండు మూడేళ్లు మాత్రమే ఆ స్థానంలో ఉండాల్సిన అధికారి ఏళ్లు గడుస్తున్నా సీఎండీగా కొనసాగడం దుర్మార్గమన్నారు. 10 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి



వస్తుందని.. సింగరేణిలో దోపిడీకి పాల్పడిన వ్యక్తులను కటకటాల్లోకి పంపిస్తామని రేవంత్ చెప్పారు. ఓపెన్ కాస్ట్ మైన్‌తో కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో గనికార్మికుల పాత్ర ఎంతో ఉందని.. ఒకప్పుడు 70వేలు ఉన్న ఉద్యోగులు 40వేలకు తగ్గిపోయారన్నారు. రెగ్యులర్ కార్మికులను తొలగించి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని మండిపడ్డారు. అండర్ గ్రౌండ్ మైన్‌లు ఓపెన్ చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలను కాంగ్రెస్ పరిష్కరిస్తుందని.. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

## సమకాలిన ప్రపంచాన్ని యువత అర్థం చేసుకుని
# శాంతి, సంఘీభావంతో జీవించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆధారపడి ఉందని, సామాజిక, రాజకీయ అంశాలపై సామాజిక కోణంలో తమ వంతు పాత్రను పోషించాలని, ప్రజలందరూ శాంతి సౌఖ్యాలతో జీవించాలని, అల్లర్లు, వైశమ్యాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి పై ఎప్పటికప్పుడు సాహిత్యాన్ని వెలువరించాలని వివిధ స్థాయిల్లో సమావేశాలను నిర్వహించి శాంతి సంఘీభావ పరిస్థితులను ప్రజలకు వివరించాలని వినోద్ కుమార్ నిర్వాహకులకు సూచించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న తాజా పరిణామాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటిపై ప్రజలను చైతన్యం పరిచేందుకు విరివిగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని వినోద్ కుమార్ నిర్వాహకులకు సూచించారు. ఆహ్వాన సంఘం చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, సుధాకర్ , హరి చంద్ సింగ్ భట్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా వెంకటరెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, ఆ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మగాని ప్రభాకర్ కె వి ఎల్ రఘుపాల్ తిప్పర్తి యాదయ్య జగన్మోహన్, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రపథకాల పేర్లు మారిస్తే నిధులు కట్

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్ స్కీం పేరుతో అమలు చేయకుండా తమ సొంత స్టిక్కర్లు వేసు కుంటున్నాయి. అలా చేస్తే ఆ పథకాన్ని నిలిపివేసినట్లు కేంద్రం పరిగణ లోకి తీసుకుంటుందని మాండవీయ హెచ్చరించారు. ఈ విషయంపై ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు లేఖ రాశామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతోన్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన వంటి పథకాల అమలుపై శుక్రవారం లోక్‌సభలో వైసీపీ రెబల్ ఎంపీ రఘు రామ కృష్ణంరాజు అడిగిన ప్రశ్నకు మాండవీయ ఈ విధంగా సమాధానం ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా కేంద్రం ప్రారంభించిన హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ పథకం చాలా రాష్ట్రాల్లో అమలవుతోంది. ఈ పథకం కేంద్ర, రాష్ట్రాల 60:40 కంట్రిబ్యూషన్ తో నడుస్తుంది. అయితే కేంద్ర పథకాలకు కొన్ని రాష్ట్రాలు పేర్లు మార్చి ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. నిభంధనలు పాటించ కుండా, స్కీంతో ఏకీభవించకుండా పథకాలు అమలు చేస్తే తాము గ్రాంట్ లను నిలిపివేస్తాం. కేంద్రం ప్రవేశ పెట్టిన స్కీంలకు మొహల్లా క్లినిక్ అని పెట్టారు. వీటికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ఈ అంశంపై కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశాం'. అని ఢిల్లీ పంజాబ్ ,ఢిల్లీ ప్రభుత్వాల పేర్లు చెప్పకుండా మంత్రి మాండవీయ హెచ్చరించారు.

# అవినీతి గురించి కాంగ్రెస్ మాట్లాడడమా?

(మొదటి పేజీ తరువాయి)

ముఖాలను కాస్త డెటాల్‌తో కడుక్కోవాలని సూచించారు. అవినీతి గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. అవినీతికి ఆద్యులు కాంగ్రెస్ నాయకులేనన్న ఆమె.. అనంతరం బడ్జెట్ ప్రతిపాదనలపై సమాధానాలను ఇచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు ఇంధన ధరలను తాము రెండుసార్లు తగ్గించామని గుర్తు చేశారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి రాగానే పెట్రోల్ ధరలపై వ్యాట్ పెంచిందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. దీంతో అక్కడ ఇంధన ధరలు పెరిగాయన్న ఆమె... కాంగ్రెస్ సంప్రదాయం ఇదేనని చెప్పారు. ఆరోపణలు చేస్తారు. సభ నుంచి వాకౌట్ చేస్తారు. అంతేగానీ ఎవరి మాటా వినరంటూ నిర్మలా సీతారామన్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ బడ్జెట్ ప్రసంగంలో తప్పుల గురించి కూడా నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. రాజస్థాన్ కష్టాల్లో ఉందన్న ఆమె.. తప్పులు ఎవరైనా చేస్తారని, కానీ గతేడాది బడ్జెట్ చదవాల్సిన పరిస్థితి ఎవరికీ రాకుండా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. రాజస్థాన్ అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి గహ్లోట్ .. కొంతసేపు గతేడాది పద్దులోని విషయాలనే చదవడం గందరగోళానికి దారితీసింది.


## హైదరాబాద్‌లో అట్టహాసంగా
# ఈ కార్ రేసింగ్


(మొదటి పేజీ తరువాయి)

టికెట్ల కొనుగోలు సమయంలో ఈవెంట్ నిర్వాహకులు వెహికిల్ పాస్ ఇవ్వకపోవడంతో... టికెట్లు కొన్నవారికి పోలీసులతో పార్కింగ్ చిక్కులు ఏర్పడ్డాయి.

**క్రికెటర్లు, సినిమా సెలబ్రిటీలు కూడా చేరిక**

దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫార్ములా ఈ-రేసింగ్‌లో టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ సందడి చేశారు. ఈ-రేసింగ్ వీక్షించేందుకు సచిన్ నగరానికి వచ్చారు. ఉదయం 10.40 గంటలకు నిర్వహించిన క్వాలిఫయింగ్ రేసును ప్రత్యక్షంగా తిలకించారు. సచిన్‌తోపాటు శిఖర్ ధావన్, దీపక్ చాహర్, సినీనటుడు మహేశ్ బాబు సతీమణి





నమ్రత, కుమారుడు గౌతమ్ కూడా రేస్ చూసేందుకు తరలివచ్చారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మి ప్రణతి, నారా బ్రాహ్మణి కూడా హుస్సేన్ సాగర్ తీరానికి వచ్చారు. కార్ రేసింగ్‌ను వీక్షించేందుకు సినీ, క్రీడా రంగాలకు చెందిన సెలబ్రిటీలు తరలిరావడంతో అభిమానుల్లో జోష్ కనిపిస్తున్నది. పలువురు సెలబ్రిటీలు, వారి పిల్లలు భారీగా తరలివస్తున్నారు. హీరో రామ్ చరణ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తనయుడు, సూపర్ స్టార్ మహేశ్ బాబు తనయుడు గౌతమ్ తదిరుల రాకతో పాటు హుస్సేన్ సాగర్ ప్రాంతం అభిమానులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ చరణ్ హైదరాబాద్‌లో ఈ కార్ల రేస్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. తానెప్పుడు ఇలాంటి రేసింగ్ లకు బయటకు వెళ్లలేద న్నారు. 18 మలుపులతో ఉన్న హైదరాబాద్ స్ట్రీట్ సర్క్యూట్‌లో 32 ల్యాప్స్ జరుగుతాయి. 45 నిమిషాల తర్వాత విన్నర్‌ను తేల్చేందుకు మరో ల్యాప్ నిర్వహిస్తారు. తక్కువ సమయంలో రేసును పూర్తి చేసిన వారు రౌండ్ 4 విన్నర్ అవుతాడు. అతనికి 25 పాయింట్లు దక్కుతాయి. తొలి పది స్థానాల్లో నిలిచిన వారికే పాయింట్లు లభిస్తాయి.

**అసౌకర్యాలు ఉన్నమాట నిజమేనన్న కెటిఆర్**

ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన ఫార్ములా ఈ రేసు హైదరాబాద్ వేదికగా జరగడం ఆనందకరమని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన ఉత్సాహంగా ప్రారంభమైన ఈ రేసింగ్ క్వాలిఫైంగ్ రౌండ్‌కు హాజరైన మంత్రి కేటీఆర్.. నెక్లెస్ రోడ్డులో ఫార్ములా ఈ కార్లు వేగంగా దూసుకుపోతుంటే చూడటానికి ఎంతో బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఈవెంట్స్ లో కొంత అసౌకర్యం కలుగుతుందన్నమాట నిజమేనన్న కేటీఆర్.. కానీ అది మన్నించి సహకరి స్తున్నందుకు నగరవాసులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇంటువంటి కార్యక్రమాలతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, ఈ కార్య క్రమం సవ్యంగా, సాఫీగా జరగాలని కోరుకుంటున్నానని చెప్పారు.

**ఈ కార్ రేసింగ్‌తో బ్రాండింగ్ పెరుగుతుంది: కిషన్ రెడ్డి**

ఈవీ వెహికల్స్ ఉత్పత్తి పెంచేందుకు భారత ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో జరుగుతున్న ఫార్ములా ఈ రేస్‌కు హాజరైన కిషన్ రెడ్డి...ఈ రకమైన కార్యక్రమాల ద్వారా దేశ బ్రాండింగ్ టూరిజం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే అనేక దేశాలు గ్రీన్ ఎనర్జీకి షిఫ్ట్ అవుతున్నాయని వెల్లడించారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రజలను మోటివేట్ చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగం భారీగా పెరుగుతుందని.. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కూడా దేశవ్యాప్తంగా జరుగుతాయని ఆయన తెలిపారు.

# లక్ష్మీపూర్‌లో ఆడదూడలకు ఉచితంగా బ్రూస్లిసిస్ వ్యాక్సిన్

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వ ఉచిత బ్రూస్లిసిస్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో



భాగంగా శనివారం 4 నెలల నుండి 8 నెలల వరకు ఆడ దూడలకు బ్రూస్లిసిస్ రోగం ఈసుడు రోగం రాకుండా గర్భకోశ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలో భాగంగా 29 ఆడదూడలకు బ్రూస్లీ సెస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేశారు ఇట్టి కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చెరుకు జాన్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, ఆఫీస్ సబార్డినేట్ రాజు, సంజయ్, రైతు సంఘం అధ్యక్షుడు కొట్టాల మోహన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన జల్ద అరుణశ్రీ

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పని చేసిన జల్ద అరుణశ్రీ ఇటీవల ఐఏఎస్ గా పదోన్నతి సాధించిన శుభ సందర్భంగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు




తెలియజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆమె నిరంతరం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఉన్నత సేవలు అంధించారని, వారి పదవి కాలములో ఇంకా అత్యున్నత స్థాయి పదవులు అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు కళ్లేపల్లి దుర్గయ్య, నక్క జీవన్, సిరజుద్దిన్ మన్సూర్, నాయకులు గాజుల రాజేందర్, కమలుద్దిన్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

# వాల్మీకి నగర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య ఔషధ శిబిరం

### 1125 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కింద కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ శనివారం ఈస్ట్ మారెడ్ పల్లి వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ లో జనహిత సేవా ట్రస్ట్ ఉచిత వైద్య ఆరోగ్య ఔషద శిభిరాన్ని నిర్వహించింది.



ఉదయం 9 నుంచి సాయంత్రం 3 వరకు నిర్వహించిన క్యాంపులో నారాయణ మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ వైద్య నిపుణులు ఈసందర్భంగా 1125 మందికి డయాబెటిక్, హెచ్బీ, బీపీ, పీజియోథెరఫీ, ఈసీజీ వైద్య పరీక్షలను నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పోరేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ పీసపాటి రవికుమార్, జనహిత సేవాట్రస్ట్, రోటరీక్లబ్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్, ఎస్పీలతో

# మొదటి సమన్వయ సమావేశం

### ఏర్పాటు చేసిన జిల్లా సెషన్స్ జడ్జి

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజా మంటలు):** జిల్లా కలెక్టర్ గా యాస్మిన్ భాషా, జిల్లా ఎస్పీ గా భాస్కర్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి



సమన్వయ సమావేశం జిల్లా సెషన్స్ జడ్జి జిమ్ నీలిమ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లో జిల్లా కలెక్టర్ యస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ భాస్కర్, ఆర్డీవో మాధురి, డీఎస్పీ ప్రకాష్ లతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ, పోలీస్ కు సంబంధించిన పెండింగ్ కేసులను రాజిమార్గంలో తీసుకు రావడానికి సహకరించాలని కోరారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన తీసుకురావడానికి అందరూ కలిసి సహకరించాలని కోరారు.

# బాండ్ పేపర్ దొంగ ఎంపీ అర్వింద్ ఖబడ్దార్!

◆ **బోగోజి ముఖేష్ ఖన్నా**

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజా మంటలు):** తాజాగా ఎంపీ అర్వింద్ తన జగిత్యాల పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ పై, బి.ఆర్.ఎస్ పార్టీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జగిత్యాల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు ముఖేష్ ఖన్నా బోగోజి ప్రెస్ మీట్ లో తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖేష్ ఖన్నా బోగోజి మాట్లాడుతూ.... మన దేశ రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులతో దేశంలోని ప్రతీ పౌరుడు ఏ ప్రాంతంలోనైనా స్వేచ్ఛగా తిరగవచ్చు అలాగే ఏదైనా మాట్లాడొచ్చు కానీ విలువలు, కట్టుబాట్లు తో కూడి అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మెలగాలి. కానీ ఎంపీ అర్వింద్ తన తాజా పర్యటనలో అందుకు విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ పై, బి.ఆర్.ఎస్ పార్టీ పై తన పూర్తి అక్కసును ప్రదర్శించే లా మాట్లాడుతూ, సత్య దూరం అయిన వ్యాఖ్యాలు చేయడం, కులం మతం విభజనలు చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే లా రాజకీయ పద్ధతి ఉండడం చాలా దురదృష్టకరం. పార్లమెంట్ సభ్యుడిగా జగిత్యాల నియోజక వర్గం కు తెచ్చిన నిధులు, ఏర్పరిచిన అభివృద్ధి గురించి తెలియజేయకుండా ఎమ్మెల్యే డా.సంజయ్ అన్న చేసిన అభివృద్ధి సామర్థ్యమ్ చూసి తన అక్కసును ప్రదర్శించడం ఒక విధంగా శోచనీయం. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ప్రాంత అభివృద్ధి పై చర్చించాల్సిన ఎంపీ అర్వింద్ పారిపోయి వచ్చి జగిత్యాలలో పరామర్శల పేరిట ప్రశాంతతను చెడగొట్టాలని చూడడం అజాగ్రత్త తో కూడిన అతని అభివృద్ధి దక్షతకు మచ్చు తునక. ఇన్ని రోజులు ఎంపీ అర్వింద్ ప్రతీ సందర్భంలో నోటికొచ్చినట్లు మాట్లాడమే పనిగా పెట్టుకొన్నప్పటికిని మా బి.ఆర్.ఎస్. నాయకులు వారి సహృదయతతో మా చేతులు కట్టేశారు ఇక వారు ఆపిన కేడర్ గా మేము ఊరుకోమని, మా నాయకులను విమర్శిస్తే నాలుక కొస్తామని ముఖేష్ తీవ్రంగా హెచ్చరించారు. అలాగే ఎంపీ అర్వింద్ మోసగాడు, రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చి మోసగించిన ఘనుడని, స్వంత పార్టీ బిజెపిలోనే జగిత్యాల కు సంబందించిన సీనియర్లను సస్పెండ్ చేయించిన ఘనత అర్వింద్ కు దక్కుతుందన్నారు. బి.సి. బిడ్డ అని ప్రకటించుకుంటున్న ఎంపీ



అర్వింద్ బి.సిలకు ద్రోహం చేస్తున్నాడని కేంద్రం బి.సి కులగణన చేపట్టడం లేదని, కేంద్రంలో బి.సి మంత్రిత్వ శాఖ పై ఏనాడు అర్వింద్ ప్రశ్నించక ద్రోహం చేస్తున్నాడని ముఖేష్ అన్నారు. ఇప్పటికైనా ఎంపీ అర్వింద్ తన కుసంస్కారపు పద్ధతి విడిచి హుందాగా నడుచుకోవాలని మర్యాదగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బి.సి. నాయకులు పులి నర్సయ్య, సుంకే మహేష్ ఉన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

**హనుమకొండ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మడికొండలోని రెడ్డి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ లో సంక్షేమ సంఘం డైరీని వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంక్షేమ సంఘాన్ని పటిష్ట పరుస్తూ, ఆర్థికముగా పాటిష్టముగా తయారై ప్రస్తుతము వడ్డేపల్లిలో నిర్వహిస్తున్న ఉచిత హాస్టల్ వసతిని ఎక్కువ మందికి పెంచే విధముగా కృషి చెయ్యాలని అన్నారు. విశిష్ట అతిధి పూర్వ శాసనమండలి సభ్యులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇంత తక్కువ సమయంలో చక్కటి కమ్యూనిటీ హాల్ నిర్మించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా అభినందించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశములో సంక్షేమ సంఘం సహ కార్యదర్శి చందుపట్ల సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి చాడ సునీల్ రెడ్డి నివేదికలు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చాడ స్వాతి, పూర్వ అధ్యక్షులు కె.జనార్ధన్ రెడ్డి, డా. కొండపల్లి సుధాకర్ రెడ్డి, టి. తిరుమల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ముద్దసాని పద్మనాభరెడ్డి, కుందూరు కరుణాకర్ రెడ్డి, లెక్కల రజనీకాంత్ రెడ్డి, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, వెంకట మల్లారెడ్డి, దుబ్బాక హేమ, టి. జనార్దన్ రెడ్డి, కోమాండ్ల రాంరెడ్డి, కుందూరు రమేష్ రెడ్డి, కట్కూరి దేవేందర్ రెడ్డి, దొంతి రవీందర్ రెడ్డి, ఇనుగాల శ్రీధర్ రెడ్డి, సీతారామ్ రెడ్డి, కన్నా రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ చందర్ రెడ్డి, నల్ల రాజా రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, రమాపతి రావు, సంజీవ రెడ్డి, అమరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, న్యాలకొండ భాస్కర్ రావు,







సంక్షేమ సంఘ సభ్యులు పాల్గొనగా సంఘం ఉపాధ్యక్షులు ముద్దసాని పద్మనాభరెడ్డి వందన సమర్పణ చేసారు.

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను

# మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**జనగామ ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోగత కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇండ్ల స్థలాలు చూపకపోవడంతో పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో ఇంట్లో నిర్మించుకుంటే నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇస్తామని హామీ ఇవ్వడంతో నిర్మించుకున్న ఇండ్లను వదిలిన లబ్ధిదారులకు వారికి కాకుండా ప్రస్తుత రెవెన్యూ అధికారులు వార్డు సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేస్తామని చెప్పడం హేయమైన చర్యని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం పందిళ్ళ కళ్యాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన మోకు కనక రెడ్డి మాట్లాడుతూ మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా తిరిగి మళ్లీ వార్డుల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని వారు అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలం నుండి జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఎంఆర్ఓ సంబంధిత అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులను మభ్యపెట్టి చివరకు మొండి చెయ్యి చూపే ప్రమాదం ఉందని అన్నారు. మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కాకముందే లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా చేస్తారని వారు ప్రశ్నించారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి ఆలోచించాలి మూడో విడత లబ్ధిదారులకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మూడో





విడత ఇందిరమ్మ లబ్ధిదారుల కాకుండా వేరే వాళ్ళకి ఇవ్వాలని చూస్తే మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్, బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణ లింగం, బొట్ల శ్రావణ్, చీర రజిత, ఎర్ర రజిత, ముసిపట్ల జయ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర చేనేత ఆత్మీయ

# విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలి

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మార్చి 5 న హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర చేనేత ఆత్మీయ విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బండారు ఆనంద్ భాస్కర్, రాపోలు జగన్ పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో చేనేత అవగాహన సమావేశం సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి జనార్ధన్ అధ్యక్షత వహించగా బండారు ఆనంద్ భాస్కర్ రాపోలు జగన్, వనం శాంతికుమార్, గడ్డం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా మారాయని, ఈ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లదానికి చేసే ప్రయత్నమే ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ లక్ష్యమని దాని కోసమే మార్చి 5 న జరిపే సమావేశ నిర్దేశం అన్నారు. చేనేత కార్మికులు భవిష్యత్తును తేల్చుకోలేకపోతే ఐక్యత చాటకపోతే ప్రభుత్వాలు గుర్తించవని, దేశంలో రాష్ట్రంలో రాజకీయ రంగంలో రాణించకపోవడం పెద్ద నష్టంగా శోచనీయం అందుకే ఐక్యంగా రాజకీయఅంగ ఎదగాలని ఐక్యతతో పోరాడితేనె మన హక్కులు సాధిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల బాలరాజు, మచ్చ బాలనర్సయ్య, పోప పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, అరుణ గుర్రం నాగరాజు రచ్చ కృష్ణమూర్తి దోర్నాల కుమార్ బిర్రు విష్ణ



వేంకటేశ బిట్ల విజయ్ వై కృష్ణ మంచ అశోక్ బిర్రు అశోక్ శంకర్ పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పద్మశాలి పులి బిడ్డ నల్లా నరసింహులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారిస్ఫూర్తి తోనే ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తున్నట్లుగా ప్రకటించారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

### ఏబివిపి

**హుస్నాబాద్ 11 ఫిబ్రవరి (ప్రజామంటలు):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ





సభ్యులు సావుల ఆదిత్య మాట్లాడుతూ రెండవ శనివారం ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించినప్పటికీ బేషరతుగా పాఠశాల నడుపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకొని తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపకార్యదర్శులు రాకేష్, చరణ్, రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ చేని మణిదీప్ పాల్గొన్నారు.

### బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ

# అధ్యక్షులుగా తిరుపురం రాంచందర్

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** హైదరాబాదులో జరిగిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో జగిత్యాల పట్టణానికి చెందిన మున్నూరుకాపు కులస్తుడు తిరుపురం రాంచందర్ ను తన బి.సి. సామాజిక కార్యక్రమాలలో భాగస్వాము లైనందుకు, వివిధ బి.సి. ఉద్యమాలలో పాల్గొన్నందుకు గాను, బి.సి. లను చైతన్య పరచినందుకు, మరియు మున్నూరుకాపు సంఘంలో క్రియా శీలకంగా వ్యవహరించినందుకు, కుల సంఘాలను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించినందుకు, విద్యా ర్థుల సమస్యలపై గళమెత్తి పోరాడ నందుకు గాను తిరుపురం రాంచందర్ ని జగిత్యాల జిల్లా బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నియోజకవర్గ



అధ్యక్షులుగా నియమించడమైనది. బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎం.పి.ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ సూచన మేరకు తిరుపురం రాంచందర్ ని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియమించడం జరిగినది. వీరి నియామకం ఈ నెల 11 నుండి అమలులోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారథి కళాకారులు జనగామ పట్టణంలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు జనగామ చౌరస్తాలోని





కంట్రోల్ రూమ్ వద్ద ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా, రైతు బంధు, ఆసరా, అమ్మ ఒడి, దళిత బంధు, కంటి వెలుగు వంటివి అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, కళాకారులు టీం లీడర్ గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్, పిన్నమల్ల సాంబయ్య, లోహిత రవి, తిప్పర్తి శ్రీనివాసులు, గడిపె బాలయ్య, ముక్కెర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఎల్కతుర్తి ఎంపిడిఓ ఆఫీస్ మరియు బస్టాండ్ ప్రాంతాలలో స్వచ్ఛభారత్ ప్రోగ్రాం అల్టిట్యూడ్. పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ పుస్కురి కార్తీక్ రావు, ప్రిన్సిపల్ సుంకేనపల్లి ప్రవీణ్, పిఈటిల కే. తిరుపతి, టిఎస్ ఆర్‌టిసి వరంగల్ డిపో మనేజర్ పి. శ్రీనివాస్ రావు, సిఆర్‌సి ఏం. యాదగిరి, ఉపాద్యాయులు, విద్యార్థులు

నా (కొండగట్టు) ఆలయ పునరుద్ధరణ కోసం 100 కోట్లు కేటాయించిన నీకు నా ఆశీర్వాదాలు మరొక్కసారి నీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది నాయనా.....



# మహిళల రక్షణకు కఠిన చట్టాలు ఉండాల్సిందే!

బేటీపడావో్..బేటీ బచావో్ అన్న నినాదం ఎత్తుకున్న ప్రధాని మోడీ..మన దేశం జనాభాలో సగం మంది ఉన్న మహిళల అభ్యున్నతికి పెద్దగా పాటుపడుతున్న దాఖలాలు కానరావడం లేదు. మహిళా విద్యకు పెద్దగా ప్రోత్సాహం దకద్కడం లేదు. ఆడపిల్లలు కన్నవారికి ప్రోత్సాహకాలు లేవు. చట్టసభల్లో 33 శాతం రిజర్వే షన్లు అటకెక్కాయి. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్దగా వారిని అక్కున చేర్చుకున్న చర్యలు కానరావడం లేదు. అలాగే అత్యాచార కేసుల్లో కఠిన చర్యలు కూడా తీసుకోవడం లేదు. ప్రధానంగా అమ్మాయిలను అన్నిరంగాల్లో ప్రోత్సహించే చర్యలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యాపరంగా వారికి ఉచిత విద్యకు శ్రీకారం చుట్టాలి. పెళ్లిళ్లకు సహాయం అందాలి. సంస్కరణలు చేపట్టడం.. వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. సంస్కరణ ఏదైనా ఎప్పుడైనా, ఎక్కడైనా సరళరేఖ వంటిదేమీ కాదు. సంస్కరణలకు తొలినాళ్లలో ఆదరణ కూడా దక్కదు. ఆడవాళ్లకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వారిని సమున్నతంగా గౌరవించుకునే మన దేశంలో ఇప్ప టికీ స్త్రీలు వివక్షను ఎదుర్కొంటున్నారు. సతీసహగమనం, వితంతు వివాహం, బాలికా వివాహం, మహిళా విద్య వంటి విషయాల్లో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న సందర్భంలోనూ విమర్శలను, ప్రతికూలతలను ఎదుర్కొన్న చరిత్ర మన దేశానికి ఉంది. అయితే కాలానుగుణంగా మార్పులను ఆస్వాదిస్తున్న మనం వారిపట్ల కొనసాగుతున్న వివక్షను తొలగించుకోవాలి. ప్రధానంగా వారి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకే సంస్కరణల సమయంలో ప్రతి నిర్ణయం ముళ్లబాటగానే సాగుతుంది. భిన్నజాతులు, మతాలు, కులవర్గాలు ఉన్న భారత్ లాంటి దేశంలో ఏ విషయంలో ఎలాంటి సంస్కరణ తీసుకొచ్చినా? అది అందరికీ నచ్చుతుందని కానీ, నచ్చాలని కానీ ఏమీ లేదు. ఎవరి చట్రం వారిదే, ఎవరి ఇష్టం వారిదే అయినప్పుడు ఇదిగో ఈ చట్టం తీసుకొస్తున్నాం... దీనికి అందరూ కట్టుబడాల్సిందే అంటే వ్యతిరేకతలు రాకపోవు. సంస్కరణ అంతిమంగా ఎంతవరకు ప్రయోజన దాయకం అన్నదే ముఖ్యం కనుక దానిని గుర్తించి..అందుకు అనుగుణంగా కఠిన చట్టాలను అమలు చేయాలి. ఆడపిల్లల వివాహ వయోపరిమితిని ప్రస్తుత 18 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు పెంచుతూ చట్టం తీసుకు రావాలని కేంద్రం నిర్ణయం తీసుకుని రెండేళ్లు దాటినా దానికి చట్టబద్దత కల్పించలేదు. బాల్యవివాహ వ్యవస్థ దుష్ఫలితాలను విస్తృతంగా చర్చించడం ద్వారా సామాజిక చైతన్యం కోసం వివిధ మాధ్యమాల ద్వారా ఇలాంటి ప్రయత్నాలెన్నో జరుగుతున్నాయి. బాల్యవివాహాల కారణంగా బాలికల శారీరక, మానసిక ఆరోగ్యాలే కాకుండా కుటుంబ, సామాజిక, ఆర్థిక స్థితిగతులూ తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నాయన్నది కాదనలేని సత్యం. అయినప్పటికీ ఈ దుర్వ్యవస్థ... దురవస్థ కొనసాగుతూనే ఉంది. భారతదేశంలో బాల్య వివాహాల మీద ఐక్యరాజ్యసమితి బాలల నిధి సంస్థ 2019లో వెలు వరించిన నివేదిక ప్రకారం.. భారత్‌లో బాలికా వధువుల సంఖ్య 22 కోట్లకు పైమాటే. ప్రపంచం




మొత్తమ్మీద మూడోవంతు బాల్యవివాహాలు భారత్‌లోనే జరుగుతున్నాయి. బాల్యవివాహాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 27శాతం, పట్టణాల్లో 14.7 శాతం మేరకు జరుగుతున్నాయి. చిన్నప్పుడే పెళ్లి చేయడ మంటే అమ్మాయిలను శారీరకంగా, మానసికం గానే కాకుండా ఆర్థికంగా కూడా ఎదగనీయకుండా నిరోధించడమే. వివాహ వయసుతో ఆడపిల్లల ఆరోగ్యం ముడిపడి ఉంటుంది. తెలిసీ తెలియని వయసులో పెళ్లిచేసి, ఆడపిల్లలను కాపురానికి పంపడమంటే ఆమె ఆరోగ్యంతో చెలగాటమాడటమే. పేదరికం, నిరక్షరాస్యత, అజ్ఞానం, కుటుంబపరమైన కొన్ని అనివార్యతలు, ఎదుగుతున్న ఆడపిల్లలకు కరవవుతున్న రక్షణ వంటివి తల్లిదండ్రుల్ని ఆ దిశలోకి నెడుతూ ఉండవచ్చు. ఏడు, ఎనిమిది తరగతులు దాటాక బడి మానేస్తున్న ఆడపిల్లల సంఖ్య గణనీయంగా ఉంటోందంటే అందుకు ముఖ్యకారణం, ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేక టాయిలెట్లు కూడా లేకపోవడమే. బేటీ పడావో్..బేటీ బచావో్ నినాదాన్ని ఇక్కడే ప్రారంభించాల్సి ఉంది. పాఠశాలలను బాలికలకు అనుగుణంగా మార్చాలి. వారిని చదువుకు దగ్గరకు చేయాలి. చదువుకు ఆర్థిక అసమానతలు అడ్డుకాకుండా చేయాలి. చదువు, క్రీడలు,ఉద్యోగాలు, పెళ్లిళ్లు అన్నీ అమ్మాయిలకు అనుగుణంగా, అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా బేటీ పడావో్ బేటీ బచావో్ నినాదానిక సార్థకత కల్పించాలి. నేటికీ బాల్యవివాహ వ్యవస్థ బాలికల పాలిట బలిపీఠమవుతోంది. దేశంలో ప్రతి లక్ష జననాలకు 145 బాలింత మరణాలు సంభవిస్తు న్నాయి. ప్రతి 1000 మంది శిశువుల్లో 30 మంది ఏడాది తిరగకుండానే మృత్యువాతపడి గర్భశోకం మిగిలి స్తున్నారు. 20 ఏళ్లలోపు ఆడపిల్లల్లో రక్తహీనత హెచ్చుస్థాయిలో ఉండటం, అంతకన్నా చాలా ముందుగానే వారి పెళ్లిళ్లు జరిగి, పిల్లల్ని కనడం వల్లే ఈ ఘోర కలి, బాలికల బలి కొనసాగుతోంది. దీనికి ముగింపు పలకాలన్నది కేంద్రం ఆలోచనతో వివాహ చట్టబద్ధ వివాహ వయోపరిమితి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో విభిన్నంగా ఉంది. భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం పెళ్లి చేసుకోవడం, కుటుంబాన్ని ఏర్పర చుకోవడం మౌలిక హక్కు కిందకే వస్తుంది. సుప్రీంకోర్టు సైతం పలుమార్లు ఈ విషయాన్ని నొక్కి చెప్పింది. వివాహం అన్నది నిర్దిష్ట చట్టాలు, సంప్రదా యాలకు అనుగుణంగానే జరగాల్సి ఉంటుంది. ఇకపోతే ఆడ పిల్లలను మతాలు, కులాలకు అతీతంగా గుర్తించి.. చట్టాలను ఏకరూపంలో తీసుకుని రావాలి. చదువు, పెళ్లి, విడాకులు, అత్యాచారాల విషయంలో ఉమ్మడి చట్టం ఉండాలి. మైనర్ అమ్మాయిని పెళ్లి చేసుకోవడమంటే వైవాహిక అత్యాచారానికి పాల్పడట మేనని భారత సుప్రీంకోర్టు 2017లో చరిత్రాత్మక తీర్పు వెలువరిం చింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని, తాజా చట్టం విషయంలో కేంద్రం ముందడుగు వేయాలి, ఉమ్మడి చట్టం తెచ్చిన, దాన్ని అమల్లోకి తీసుకువచ్చి బాల్యవివాహాలకు అడ్డుకట్ట పడేలా చేయాలి. వాటి ప్రకారం శిక్షలూ అమలు జరపగలగాలి.

అదే సందర్భంలో నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు, ఆర్థిక స్వాతంత్ర్యం, సాధికారత, జీవిత భాగస్వామిని సొంతంగా ఎంచుకునే స్వేచ్ఛ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి, అన్నివిధాలా అమ్మాయిలకు అగ్రప్రాధాన్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక పరివర్తన సాధ్యం కాగలదు. అందుకు అనుగుణంగా మహిళ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చట్టాలు చేసుకుని అమలు చేసుకోవాలి. ఊరికో చట్టం, రాష్ట్రానికో తీరు అన్నట్లుగా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే తరహా చట్టాలను అమల్లోకి తీసుకునిరావాలి. అప్పుడే బేటీ పడావో్..బేటీ బచావో్ నినాదం సార్థకం కాగలదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## తనకు మాలిన ధర్మం

మృగేంద్ర వనంలో రెండు కోతులు అడవిలో దొరికే కాయలు పళ్ళు తింటూ ఒక పెద్ద మర్రిచెట్టుపై నివాసం ఏర్పరచుకుని కాలం గడుపు తుండేవి. ఆ రెండు కోతుల్లో ఒకటి ముసలి కోతి. ఆరెండు తాతా మనవడు అని పిలుచుకునేవి. అడవి రె0డు పల్లెలకు మధ్యగా వుండడం వల్ల పల్లె ప్రజలు ఆ దారి గుండా నడచి పల్లెలకి పోవలసి వచ్చింది.

ఒకరోజు ఇద్దరు బాటసారులు ఆదారిలో మాట్లాడుకుంటూ వెళు తున్నారు. వాళ్ళల్లో ఒకడు "ఒరేయ.. ఈ అడవిలో ఎన్నో రకాల జంతువుల వున్నామనిషి మాత్రం కోతి ను0డి మారి, మనిషిగా అయ్యి, అన్ని జంతువుల కంటె తెలివిగా ప్రవర్తిస్తాడు కదా " అన్నాడు.

" నీ వన్నది నిజమేరా " అని మాట్లాడుకుంటూ వెళుతున్నారు. వారి మాటలు మర్రి చెట్టుపై ఉన్న కోతి విని ఆల్లోచిస్తూ కూర్చుండి పోయింది. అడవిలో కాయలు తిని అప్పుడే అక్కడికి వచ్చిన ముసలి కోతి " ఏరా!



ఆలోచిస్తున్నావ్–మనవడా ? ' అంది .

" ఏ0 లేదు టాటా ... నాకొక ఆలోచన వచ్చింది . ఇందాక ఈ అడవి దారిలో పోతున్న ఇద్దరు బాటసారులు మనగురించి గొప్పగా చెప్పుకుంటూ, మన కోతి జాతి నుండే మారి,మనిషిగా అయ్యాడని ..అన్ని జంతువులలో కెల్లా మనుషులే తెలివిగల వాళ్ళని .అని మాట్లాడు కోవడం విన్నాను . మనుషులు మన నండి వచ్చిన, వారికి అంత తెలివి వుంటే, మనకి అంతో ఇంతో తెలివి వుంటుంది ఏమంటావ్ తాతా ?అంది

"ఇంతకీ ఏమంటావ్ ?' మనవడా 'అంది .' తాతా .. ఇన్నాళ్ళు అడవికి రాజైన సింహానికి మంత్రి అయితే ఈ అడవిలో మనకి ఇక ఎదురే వుండద.. ఏమంటావ్ తాతా? ' అంది . అందుకు తాతా కోతి ముసి ముసిగా నవ్వి, ఒరేయ్.. మనవడా సింహానికి జిత్తుల మారి నక్కే మంత్రిగా ఉంటు0ది. ఆ సింహం నిన్నుఇప్పుడుమంత్రిగా ఎలాచేసుకుంటుంది. మనబతుకేదో మనం హాయిగా బతుకుతున్నాం. మనకు పదవులు, ఆర్బాటాలు ఎందుకు ? అన్న మాటకు ఏం తాతా ? వయసులో ఉన్న నేను ఈ అడవిపై ఆధిపత్యం సంపాదించడం, నీకు ఇష్టం లేదా ? అంది.

నీ కంటే పెద్దవాడిని నామాట వినాలి .. 'తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం .' అన్నారు తెలియదా?

అనగానే 'ఏమో తాతా నాకు మాత్రం మంత్రిని అవ్వాలనే ఆశగా వుంది.' అంటుండగా, మర్రి చెట్టు కింద. అప్పుడే సింహం వచ్చి కూర్చుంది. కోతి వెంటనే 'సింహం రాజా.. నేనొక మాట చెప్తాను వింటావా / అంది. సింహం తలెత్తి పైకి చూసి అసలే నేను ఆకలితో వుంటే మధ్యలోనీ గోల ఏంటి 'అనగానే ' రాజా! ఇందాక ఈ దారిలో పోతున్న ఇద్దరు బాటసారులు అన్నమాటలు చెపుతాను, అంటూ విషయమంతా చెప్పింది. దానికి సింహం ఆలోచించి నీవు, నక్క కంటే మనుషుల తెలివి గల దానివి అని నాకు ఇప్పుడె నీ మాటల వల్ల తెలిసింది . కనుక నాకు నక్క కంటే నీవు మంచి సలహాలు ఇస్తావు అనుకుంటున్నాను.

అందుకే ఈ రోజునుండి నీవే నామంత్రి అని ప్రకటించింది . కోతి ఆమాటకి లోలోపల నాకు ఇంత తెలివి ఉ0దా అని మురిసి పోయి మంత్రి పదవి రాగానే మరుసటి రోజు నుండి అడవిపై, జంతువులపైపెత్తనం చేయడం అధికారాన్ని, దర్పాన్ని ప్రదర్శిస్తూవిర్రవీగి పోవడం మొదలు పెట్టింది.

ఒకరోజు సింహానికి కోతి చేస్తున్న పనులు తెలిసి చాటుగా వచ్చి, పొదల్లో కూర్చుని మర్రి చెట్టు పైన కోతిని ఏమి చేస్తుందో అని చూడటం మొదలుపెట్టింది.

అప్పుడే అడవిలో ఇద్దరు బాటసారులు పోతూ, మర్రి చెట్టు కింద కూర్చుని తెచ్చుకున్నఆహారం పొట్లం విప్పి తినబోతుండగా చెట్టు పైన కోతికి గుమగుమ వాసన తగలగానే, ఒక్క ఉదుటున చెట్టు పై నుండి దిగి వాళ్ళ ఆహారం పొట్లాలను లాక్కుని వెళ్ళింది. బాటసారులు కోతిని రాళ్ళతో కొట్టినా తప్పించుకుని మర్రి చెట్టు ఎక్కేసింది. బాటసారులు ఆకలితో అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఇదంతా గమనిస్తున్న సింహం మర్రి చెట్టు వద్దకు వచ్చి కోతిని పిలిచింది. కోతి సింహం మాటలు లెక్క చేయకుండా ఇది తినేసి వస్తా ఆగు 'అంది.

ఆ మాటకు ఆగ్రహించిన సింహం రాజు నా మాట అంటే లేక్కలేదా ? నీవు అడవిలో చేస్తున్న నిర్వాకం నాకు తెలిసే ఇక్కడకు వచ్చాను . బాటసారులు తెచ్చుకున్న ఆహారం దొంగలా లాక్కుని, గర్వంగా మాట్లా డడం అంతా గమనించాను. నక్క జిత్తుల మారిదైనా, మంత్రిగా ఎప్పుడు విశ్వాసంగా వుంటూ .. నేను తిని మిగిల్చిన ఆహారాన్ని అది తింటుంది. నీ కోతి చేష్టలు అన్ని తెలుసుకున్నాను. నీకు తెలివి కాదు. వు0దేది అతి తెలివి. పదవిను0డి తప్పుకో అని నక్కనే మంత్రిగా ప్రకటిస్తున్నాను అని అక్కడ నుండి వెళ్ళిపోయింది.

ముసలి కోతి. ' చెపితే విన్నావా పెద్ద వాళ్ళు అనుభవం తో చెబితే వినక పోతే పరిస్థితి ఇలానే ఉంటు0ది . అందుకే ఎవరి ధర్మం వాళ్ళు సక్రమంగా నిర్వహించాలి 'అంది.' తాతా నాకు బుద్ధి వచ్చింది, నన్ను క్షమించు' అంది .

– కంచనపల్లి ద్వారకనాథ్, బిఎఫ్

9985295605

# ఆరోగ్యంపై 'స్మార్ట్'ప్రభావం!

ఇటీవలి కాలంలో ప్రపంచంలో మొబైల్ ఫోన్లు బాగా వృద్ధి చెందా యి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారు. వేరు వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలు, కేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలు కూడా ఉంటాయి. సుదూర ప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చును.

ఈ విధంగా స్మార్ట్ ఫోన్ ప్రజల మధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్థులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం. ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్ ఫోన్ ద్వారా తెలుసు కోవచ్చును. పాటలు వినవచ్చును. వీడియోలు చూడవచ్చును. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్ ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతు న్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ, మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుందని వైద్యులు సూచిస్తారు. ఇంకా పిల్లలకు స్మార్ట్ ఫోన్ అలవాటుగా మారు తూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో స్మార్ట్ ఫోన్ ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి స్మార్ట్ ఫోన్ వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలు ఆడుతూ స్మార్ట్ ఫోనుతోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ స్మార్ట్ ఫోనుతోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒక అంశం స్మార్ట్‌ఫోను వ్యక్తిని ఆకర్షిస్తూ, అతనిని భౌతిక సమాజం నుండి దూరం చేయడంలో స్మార్ట్ ఫోన్ కీలక పాత్ర పోషిస్తుంది. స్మార్ట్ ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటారు. ఉపయోగించుకుంటే స్మార్ట్ ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలను తెలుసుకోవచ్చును. అలాగే అనవసర విషయాల వైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్ ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్ మోసాలు కూడా పెరుగుతూ, డబ్బులు పోగొట్టుకునేవారు కూడా మనకు వార్తాసమాచారంలో కనబడుతూ ఉంటారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే, ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే, ఆ వస్తువు అతనికి లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. ఈవిధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్ ఫోన్ ముందుగా నష్టపరిచేది, వ్యక్తిని ఒంటరిని చేయడమే. పిల్లలు అన్నం తినడానికి, పేచిపెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి ఊసులు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈ స్మార్ట్ కాలంలోఉన్న అమ్మలు.. పిల్లలకు స్మార్ట్ ఫోనులో చందమామ లేకపోతే, స్మార్ట్‌ఫోనులో పిల్లల వీడియోలు పెడుతూ, అన్నం తినిపించడం జరుగుతుంది.



దీని వలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో? వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనుల వలన పిల్లలకు చిన్ననాటి నుండే స్మార్ట్ ఫోనే అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహా శక్తి పెరుగుతుంది. కానీ స్మార్ట్ ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనం కన్నా స్మార్ట్ ఫోన్‌పై ఆధారడడానికి అలవాటుపడే అవకాశం ఎక్కువ అంటారు. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి, ఇది వాటిని కవరేజీని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదల చేసే సిగ్నల్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈ ఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయ స్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది, అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి.

## విశాఖ ఉక్కు కర్మాగారం సాధించిన

# పోరాటయోధుడు అమృతరావు

### విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం రెండేళ్ళు దాటిన సందర్భంగా...

తమనంపల్లి అమృతరావు. ఈ పేరు చాలా మందికి తెలియదు. 56 ఏళ్ళక్రితం విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఒక పోరాట యోధుని మొండి పట్టు, మొక్కవోని దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు సఫలం కాగా, నేడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, పోరాడి తెచ్చుకున్న ఫ్యాక్టరీ ప్రైవేటు పరం కాబోతోంది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా 2021 ఫిబ్రవరి 12న ప్రారంభమైన ఉద్యమ కార్యాచరణ రెండేళ్ల పాటు కొన సాగుతున్న నేపథ్యంలో... నాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం దీక్షా దక్షులై విజయం సాధించి గొప్ప పోరాట యోధుని గుర్తుకు చేసుకోవాల్సిన తరుణం, సందర్భం.


విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు 56ఏళ్లు దాటినా తెలుగు ప్రజల హృదయాలలో ప్రతిధ్వనిస్తున్న నినాదమది. మరచి పోలేని జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తించే అలాంటి నినాదాన్ని అమృత తుల్యం చేసి, శాశ్వతం చేసిన మహనీయుడు తమనంపల్లి అమృతరావు. అలా ఉక్కు పరిశ్రమను ఏర్పాటు, తద్వారా ఆధునిక విశాఖ నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వం, అనిర్వచనీయం. అమోఘం.



సభలో తెన్నేటి విశ్వనాథం, యం.వి.భద్రం, రావిశాస్త్రి, చౌదరి సత్య నారాయణ తదితరులు ప్రసంగించారు. అమృతరావు దీక్షకు మద్దతుగా జనసంఘ్ పార్టీ నాయకులు, ప్రజాపార్టీ నాయకులు దీక్ష చేశారు. రోజులు గుడుస్తున్నా. ఆరోగ్యం క్షీణిస్తున్నా కూడా అమృతరావు వెనక్కు తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ఉక్కు కల్పమే చూపించారు.

1920 అక్టోబరు 21 తేదీన గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం విశదల గ్రామంలో ఆరుళప్ప అన్నమ్మ దంపతులకు అమృత రావు జన్మించారు. చిన్న తనం నుండి రాజకీయాల మీద ఆసక్తి ఎక్కువ ఉండేది. కర్నూలు జిల్లా డోన్లో విద్యాభ్యాసం చేసిన అమృతరావు చిన్న వయస్సు లోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. నేతాజీ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీలో కొంతకాలం పనిచేశారు. నైజాం ప్రాంతంలో జరిగిన రజాకార్ల ఉద్యమంలో పాల్గొన్న అమృత రావు నిజాం రైల్వే శానిటరీ ఉద్యోగ సంస్థ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. భాషా ప్రాతి పదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం పంతులు నివాస గృహం ఎదుట నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేస్తున్న దీక్ష నేపథ్యంలో పలువురు రాష్ట్ర నాయకుల సూచన మేరకు నిరాహార దీక్షను విరమించారు.

విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రం అప్పట్లో



ప్రకటన చేసినా కూడా అది ఆచరణకు నోచుకోలేదు. దాంతో, రాష్ట్ర, కేంద్ర పాల కుల ఉదాశీనత ఓ వైపు, మరో వైపు ఉక్కు పరి శ్రమ వేరే రాష్ట్రాలకు తరలి పోతుందన్న ఆందోళన నేపథ్యంలో చెప్పిన మాటకు కట్టుబడి విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయా ల్సిందేనని ఎలుగెత్తి అరచి ఒకే ఒక గొంతు అమృతరావుదే.

అంతవరకూ విశాఖకు ఉక్కు పరిశ్రమ కావాలని కోరిన వారే తప్పదాని, ఆచరణాత్మక కార్యక్రమాలు చేపట్టింది లేదు. పతాక స్థాయికి చేర్చి భారీ ఉద్యమాన్ని నిర్మించిన ఘనత మాత్రం అమృత రావుదే నని చెప్పాలి. ఆ 1966 సంవత్సరం అక్టోబర్ నెల 14వ తేదీన ఓ మహోద్యమానికి శ్రీకారం చుట్టిన రోజు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 56 రోజులు అకుంఠిత దీక్ష చేపట్టి, అమరణ దీక్షలోనే అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు బాటను నడచి, చరిత్ర గర్వించిన మరో గొప్ప ఉద్యమానికి ఆవిష్కరణ జరిగిన రోజు. అదే "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదంతో అమృతరావు చేపట్టిన పోరు. అమృతరావు విశాఖ కలెక్టరేట్ వద్ద ఆమరణ దీక్ష చేపట్టగా.. "విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు" నినాదంతో ఆంధ్రదేశాన్ని కుదిపేసింది.

ఆ ఉద్యమంలో 32 మంది ప్రాణాలను కోల్పోయారు. విద్యార్థులు బందులు నిర్వహించారు. ఈ దీక్ష రాష్ట్రం లోని నిరుద్యోగ యువత, విద్యార్థులను కదిలించింది. వామపక్షాలను ఉద్యమం వైపు అడుగులు వేయించింది. అన్ని రాజకీయ పక్షాలతో ఏర్పాటు చేసిన బహిరంగ

అమృతరావు దీక్ష విరమింప జేయాలని నాటి పీసీసీ అధ్య క్షుడు తిమ్మారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్య, అప్పడు దొర, భాట్టం శ్రీరామ్మూర్తి కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్రాన్ని కోరారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి పాటు, ఎంపీలు, మంత్రులు అంతా కూడా ఆయనను దీక్ష నుంచి విరమించు కోమని కోరారు. అదేం కుదరదు కచ్చితమైన ప్రకటన రావాల్సిందే, లేదా నా చావును అంతా చూడాల్సిం దేనని భీష్మించుకు కూర్చున్నారు.

కాసు బ్రహ్మానందరెడ్డి ఆఘ మేఘాల మీద ఢిల్లీకి వెళ్లి అక్కడి పెద్దలను కలసి విశాఖ ఉక్కు ఉద్యమాన్ని గురించి వివరించారు. అప్పటికే కొత్తగా ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టిలో విశాఖ ఉక్కు ఉద్యమం పడింది. అమృతరావు మొండితనాన్ని గురించి ఆమె తెలుసు కున్నారు. విశాఖలోనే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చారు. కాసు బ్రహ్మానందరెడ్డి విశాఖకు నేరుగా వచ్చి, కలెక్టరేట్ వద్ద దీక్షలో ఉన్న అమృుతరావుకు కేంద్రం ప్రకటనను వినిపించి, నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఆ విధంగా విశాఖలో 1971లో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఆయన సతీమణి చిరంజీవి కూడా గుంటూరులో విశాఖ ఉక్కు కోసం పది రోజులు ఆమరణ దీక్ష చేయడం గమనార్హం.

అమృతరావు తమ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయ దలచి గాంధీజీ మిషన్ అనే సంస్థను స్థాపించారు. 1956లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మధ్య నిషేధ కార్యకర్తల మండలికి సభ్యులయ్యారు. గుంటూరు పట్టణం లో పొట్టి శ్రీరాములు నగర్ ఏర్పాటుకు కృషి చేసి వందలాది నిరు పేదలకు వసతి సౌకర్యం కలిగించారు 1971లో జై ఆంధ్ర ఉద్యమంలో ఆది ఆంధ్ర సేవను స్థాపించారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులతో వారి అభ్యున్నతికి కృషి చేశారు.

అమృతరావు హైదరాబాద్ జంట నగరాలలో సెట్విన్ బస్సుల ఏర్పాటుకు కృషి చేశారు. జాతీయ ప్రొహిబిషన్ కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరించారు. మన పుణ్య భూమి వారపత్రికకు సంపాదకులుగా వ్యవహరిం చిన అమృతరావు 1989 ఏప్రిల్ 27న కన్నుమూశారు.



–ఆర్కె సంగనభట్ల

9440595494

# సర్వేజనాః సుఖినోభవంతు! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,ఫిబ్రవరి11:** భగవంతుణ్ని సేవించే భక్తులను నాలుగు తెగలుగా చెబుతారు– ఆర్తి, అర్ధార్థి, జిజ్ఞాసు, జ్ఞాని. ఈ నలుగురిలో ఆయనకు చాలా దగ్గరివాడు జ్ఞాని అని గీతాచార్యుడు సెలవిచ్చాడు.భగవంతుడు అన్నీ ఇచ్చాడు. అయినా, ఏదో తెలియని ఆరాటం గుండెల్లో ఆరడి చేస్తూనే ఉన్నది. కారణం ఏదో ఒకమూల స్వార్థపిశాచం పీడించడం వల్లే అలా మనసు అల్లాడుతూ ఉంటుంది. మనం చేయవలసినదేదో శక్తివంచన లేకుండా, సక్రమంగా చేస్తే చాలు... తక్కినదంతా ఆయనే చూసు కుంటాడు. ఆ మాట కూడా గీతాచార్యుడు చాలా స్పష్టంగానే చెప్పాడు. అయినా అజ్ఞానం, అహంకారం, మమకారం... ఈ మూడూ ఏకమై మనల్ని పెడదారికి ఈడుస్తూ ఉంటాయి.అలా జరగకుండా మనసును నిర్మలంగా ఉంచమని, ప్రపంచాన్ని ప్రేమగా చూడగల హృదయ సౌందర్యాన్ని ప్రసాదించమని, పరోపకారం వైపు బుద్ధిని మరల్చమని, మాటలకందని మౌనభాషలో భగవంతుణ్ని వేడుకోవడమే నిజమైన ప్రార్థన. ఆ ప్రార్థన సన్నని వెలుగై మన జీవితాలను గమ్యంవైపు నడిపిస్తుంది.

'సర్వేజనాః సుఖినో భవంతు' అనే ఒక గొప్ప ప్రార్థనను వేదం ప్రపంచానికి అందించింది. అదే మన జీవితాలకో దారిదీపమై వెలుగు చూపాలని అర్థించాలి. అదే మనం చేయవలసిన ప్రార్థన!

# హామీలు అమలు చేయలేకపోతున్న మోడీ

### మండిపడ్డ మాజీమంత్రి షబ్బీర్ అలీ



కామారెడ్డి,ఫిబ్రవరి11(ప్రజామంటలు): తెలంగాణలో పార్టీ కూలిపోతుందని తెలిసి కూడా ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు. కానీ సోనియా దయతో ఏర్పడ్డ తెలంగానలో కెసిఆర్ నిరంకుశ నిజాం పాలనకు తెరతీసారని మండపడ్డారు. తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించిన సోనియా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగారన ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, యువకుల ఆత్మబలిదానాలను అడ్డుకోవడానికే పార్టీ నష్టం కలిగిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక.. అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకే ప్రధాని మోడీ దాటవేత ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయనందుకు ప్రధాని వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన అమరుల పోరాట ఫలితంగానే పార్లమెంట్‌లో అన్ని పార్టీల ఆమోదం తీసుకుని సోనియా ముందుకు వెళ్లారని ఆయన తెలిపారు.

# కోడ్ లేకుంటే నీరా కేంద్రం ప్రారంభించేవాళ్లం: మంత్రి

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): ఎన్నికల కోడ్ లేకపోతే హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన 'నీరా కేఫ్' ను ఈ నెలలోనే ప్రారంభించే వాళ్లమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గీత కార్మికులపై



ఎక్సైజ్ శాఖ అధికారులు వేధింపులుండేవన్నారు. రాజకీయంగా గీత కార్మికులు చాలా ఇబ్బంది పడ్డారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ కల్లు దుకాణాలు రీ ఓపెన్ చేయించారని చెప్పారు. నాగరికత నేర్పిన రోమ్ నగరంలో కూడా ఈత, తాటి చెట్లకు ప్రాధాన్యత ఉందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# చలో అసెంబ్లీని అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): పలు డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ జీవో నెం.317 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధితుల సంఘం పిలుపునిచ్చిన ఛలో అసెంబ్లీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో బిర్లా మందిర్ నుంచి అసెంబ్లీ వైపు ర్యాలీగా వెళ్తున్న ఉపాధ్యాయలను పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీలో భాగంగా ఉపాధ్యాయులు, సీఎం కేసీఆర్ ఫేస్ మాస్క్ ను ధరించి నిరసన తెలిపారు. జీవో నెం.317 వల్ల స్థానికతను కోల్పోయామని ఉపాధ్యా యులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన కానుకగా తమను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని వేడుకున్నారు. ఈ క్రమంలో ఆందోళన చేస్తోన్న టీచర్ల దగ్గర్నుంచి ఫేస్ మాస్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బుల్లెట్‌పై అసెంబ్లీకి వచ్చిన రాజాసింగ్

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ బైక్ పై అసెంబ్లీకి వెళ్లారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బులెట్



ప్రూఫ్ కారు మొరాయించడాన్ని నిరసిస్తూ బుల్లెట్ బండిపై ఆయన అసెంబ్లీకి వెళ్లారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ కారు గత కొద్ది రోజులుగా మొరాయిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని రాజాసింగ్ ఫైర్ అయ్యారు. తనకు కొత్త వాహనం కేటాయించడంలేదని.. అందులో భాగంగానే ఇలా నిరసన తెలుపుతున్నట్టు చెప్పారు. కాగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం ప్రగతి భవన్ గేట్ వద్ద ఆందోళనకు దిగారు. అక్కడే కారు వదిలేసి వెళ్లడంతో పోలీసులు దానిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# కొమురవెల్లికి పెరుగుతున్న భక్తుల సంఖ్య

### భక్తుల రాకకు అనుగుణంగా చర్చలు

సిద్దిపేట,ఫిబ్రవరి11(ప్రజామంటలు): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శివరాత్రి వరకు భక్తుల రాక పెరగనుంది. ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాకతో క్షేత్రం జనసందడిగా మారనుంది. దీంతో భక్తుల రాకకు అనుగుణంగా చర్యలు




తీసుకుం టున్నారు. ఇప్పటికే భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రానున్న రోజుల్లో మరింతగా భక్తుల రాక పెరగగలదని తెలుస్తోంది. స్వామి వారి సన్నిధికి భక్తులు ఉదయం నుంచే చేరుకుంటున్నారు. అనంతరం ఆలయ నిర్వహణలో ఉన్న గదులతోపాటు ప్రైవేటు గదులను అద్దెకు తీసుకుని బస చేశారు. ఆదివారం వేకువజామునే కోనేటిలో పవిత్రస్నానం ఆచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలో గంటల తరబడి వేచి ఉండి స్వామి వారిని దర్శించుకున్నారు. కొంతమంది భక్తులు అర్చనలు, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహామండప, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీల్లో కానుకలు వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. మరికొందరు తమ కోర్కెలు తీర్చాలని గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, సంతానం కలగాలని మరికొందరు ఒల్లు బండ పూజలు, రాతిగీరల వద్ద మొక్కులు, కోడెను కట్టివేసి స్వామి వారిని వేడుకున్నారు.



గోడలపై బొమ్మలు వేస్తున్న అశోక్..



రావి ఆకుపై రైతుబంధువుడి చిత్రం...




కందిపప్పుతో చెక్కిన ఆంగ్ల అక్షరాలు

# అక్కరకు రాని వస్తువులతో అద్భుత కళ ఖండాలు చేస్తున్న అశోక్..

గ్రామీణ ప్రాంత యువకుడి కళా సేవ..

ఆర్థికంగా వెనకడుగు.. చిత్రకళలో ముందడుగు..

పెన్సిల్ కుంచెతో బొమ్మలకు జీవం.

వ్యర్థాలతో కళారూపాల తయారీ.

గిన్నిస్ రికార్డు కోసం ఆరాటం...

(అందం చూసేవారి కళ్ళలో ఉంటుంది అనేది అక్షర సత్యం మన చుట్టూ ఉండేపరిసరాలలో పనికిరాని వస్తువులతో ను కొందరు కళాఖండాలను సృష్టిస్తారు కాదేది కళకు అనర్హం అన్నట్లుగా చూడ చక్కని కళారూపాలు ఇస్తారు అక్కరకు రాని వాటిని అక్కున చేర్చుకునేలా తీర్చిదిద్దుతారు ఆ కోవాకి చెందిన వారే డాక్టర్ సున్నపు అశోక్ సుద్ధ ముక్కలు రావి ఆకులు అరటి పండ్లు కందిపప్పు చింతగింజలు అగ్గిపుల్లలు ఐస్ క్రీమ్ పుల్లలు ఖాళీ సీసాలు కోడిగుడ్ల పెంకుల పైన తన కళాత్మకతను ప్రదర్శిస్తూ అందరి మన్నాలు అందుకుంటున్నారు పలు అవార్డులు రికార్డులు సొంతం చేసుకుంటున్నారు నేడు ఆ యువ చిత్రకారుడి పై "ప్రజా మంటలు "ప్రత్యేక కథనం...)

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామ నివాసి డాక్టర్ సున్న అశోక్ తను చిత్ర కారుడిగా సూక్ష్మ చిత్ర కళాకారుడిగా పలు చిత్రాలు వేయడంలో మంచి నేర్పరి తనకు మూడో తరగతి నుండే చిత్రలేఖనం అంటే మక్కువ ఆ ఇష్టాన్ని ఏమాత్రం తగ్గకుండా అలాగే అభిరుచిగా కొనసాగిస్తున్నారు ఆర్థికంగా వెనకడుగు వేస్తూ చదువుకున్నది తక్కువే అయినా చిత్రలేఖనంలో అద్భుత ప్రతిభ ను కనబరుస్తూరు తనకు ఎప్పటికైనా చిత్రకళ ఉపాధ్యాయుడుగా కావాలన్నదే లక్ష్యం ఉంటున్నాడు అశోక్ తన కళ అందరిలో ఒకరుగా కాకుండా తనకంటూ ఒక ప్రత్యేకత ఉండాలని తపనతో ముందుకు కొనసాగుతున్నారు.

ఖాళీ సమయంలో చిత్రకళకు కేటాయిస్తూ ఎన్నో విభిన్నమైన చిత్రాలకు ప్రాణం పోశారు పడవే సిన విద్యుత్ బల్బులు అట్టముక్కలు ఖాళీ సీసాలు అగ్గిపుల్లలు ఐస్ క్రీమ్ పుల్లలు శుద్ధ మొక్కలు కందిపప్పు రావి మర్రి ఆకులు అరటి పండ్లు చింతగింజలు కోడిగుడ్ల పెంకులపై అందమైన కళాకృతులను తీర్చిదిద్దుతున్నారు పలు విభాగాల్లో ఆయిల్ పెయింటింగ్ పోస్టర్ కలర్ అక్రి లిక్ ట్యూబ్ కలర్స్ కలంకారి చిత్రాలు పెన్సిల్ సైడింగ్ చార్ కోల్ మొదలైన వాటిలో రాణిస్తున్నారు తనదైన శైలిలో అద్భుత కళతో ప్రావీణ్యం సంపాదిస్తున్నారు..



ఐస్‌క్రీమ్ పుల్లలతో అయోధ్య రామ మందిరం...

సాధించిన విజయాలు.. విభిన్నమైన చిత్రకళ రంగంలో రాణిస్తున్న అశోక్ హస్తకలకగాను పలు పలు వేదికలపై సత్కారాలు అందుకున్నారు పలు అవార్డులు సొంతం చేసుకున్నారు..

ఈనాడు హాయ్ బుజ్జి ఆధ్వర్యంలో (2009) తాలూకా ప్రతిమ స్థానంలో నిలిచారు. డిస్టిక్ లెవెల్ యూత్ ఫెస్టివల్ మహబూబ్ నగర్ (2014 )లో జిల్లా రెండవ స్థానంలో నిలిచారు. పాలమూరు చిత్రకళ అకాడమీ (2016)ఆధ్వర్యంలో జిల్లా రెండవ స్థానంలో నిలిచారు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్(2022) అవార్డు. ఇంకా 2022లో నవ భరత్ రాష్ట్రీయ జ్ఞానపీఠ అవార్డు, జాతీయ శివ నంది అవార్డు, ఏకే తెలుగు మీడియా ఫౌండేషన్ ముంబై వారి ఆధ్వర్యంలో ఉత్తమ చిత్ర కారుని అవార్డు, పీవీ నరసింహారావు ప్రైడే ఇండియా అవార్డు, మహాత్మా గాంధీ ఇంటర్నేషనల్ నోబెల్ పేస్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, ఇంటర్నేషనల్ యూత్ అవార్డు, ఆర్ట్స్ & మ్యాజిక్ హర్యాణ యూనివర్సిటీ అనుబంధ సంస్థ మేజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు గౌరవ డాక్టరేట్ తో అశోక్ ని సత్కరించారు..

### ప్రోత్సహం అందిస్తే రాణిస్తాను...

నేను చిత్రకళ ఉపాధ్యాయుడిగా కావాలన్నదే నా లక్ష్యం నా ఆర్థికంగా లేని కారణంగా నేను పై చదువులు నేర్చుకోలేకపోయాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ TTCనీ పూర్తి చేశాను.. నాకు తోచిన ఈ కళను సమాజంలో నేటి తరం బాలలకు నేర్పిస్తాను.. గ్రామీణ ప్రాంతాల్లో మక్కిపోతున్న నా చిత్రకళ పరిమళంతో మా గ్రామానికి ఈ ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నదే నా తపన నేమ్ బోర్డులు రాస్తూ కూలీ పనులు చేసుకుంటు మా కుటుంబానికి చెదోడువాదోడుగా నిలుస్తున్నాను ఆర్థికంగా వెనుకబడిన నన్ను ప్రభుత్వం గుర్తించి నాకు సహాయ సహకారాలు అందిస్తే మరింతగా రాణిస్తాను నా చిత్రకళకు గాను గిన్నిస్ రికార్డు సాధించే దిశగా కృషి చేస్తున్నాను అని అశోక్ తన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి ప్రతిభవంతుడు మా గ్రామంలో ఉన్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది అతడి కళా రంగంలో చేసిన కృషిని మేము




తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న అశోక్ (ఫైల్ ఫోటో)

అభినందిస్తున్నాం.

నమ్ముకున్న కళ అతడికి మంచి పేరు తెచ్చింది. ఆర్థికంగా వెనకడుగు వేస్తున్న అశోక్ ప్రతిభను గుర్తించి స్థానికంగా ఉండే గురుకుల పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా అవకాశం ఇప్పించాలని అతడిని ఆదుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.



కోడిగుడ్డు పెంకులపై మహనీయుల చిత్రాలు

# త్వరలోనే లాల్ దర్వాజ ఆలయ విస్తరణ

### ఎంఐఎం ఎమ్మెల్యేలతో మంత్రి తలసాని సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు):ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఓల్డ్ సిటీలోని లాల్ దర్వాజ అమ్మవారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



వెల్లడించారు. శనివారం అసెంబ్లీలో సమావేశ మందిరంలో ఎంఐఎం ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే బలాలతో కలిసి పలు అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన సందర్భంగా ఆలయం అభివృద్ధి, విస్తరణ చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ మేరకు ఆలయ విస్తరణ కు అవసరమైన 1100 గజాల స్థలాన్ని గుర్తించామన్నారు.

భూ యజమానులు కూడా స్థలం అప్పగించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భూమి అప్పగిస్తున్న వారికి పరిహారంగా ప్రభుత్వం రూ.8.95 కోట్లను మంజూరు చేసిందని పేర్కొ న్నారు. పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కంచన్ బాగ్, ఉప్పుగూడ, జంగంమెట్ లలో మల్టి ఫర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నామని వివరించారు. వివాహ, ఇతర శుభ కార్యాలు జరుపుకునేందుకుగాను ఈ ఫంక్షన్ హాళ్ల కోసం రూ. 19 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. ఉప్పుగూడ హాల్ కు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన రెండు హాల్స్ కు కూడా త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 10 రోజులలో భూమి పూజ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, కలెక్టర్ అమయ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ అనీల్ కుమార్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ సీఈ జియా ఉద్దీన్, జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### సంక్షేమ శాఖా మంత్రి కొప్పల ఈశ్వర్

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో విద్యానభ్యసించిన వారిలో పలువురికి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి కారుణ్య ఉద్యోగ నియమక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పాఠశాలల వ్యవస్థను మరింత బలోపేతం చేశారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రారంభించిందని పేర్కొన్నారు. గురుకులాల్లో పోషకారం, వసతులను ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. గురుకులాలతో ఆశించిన ఫలితాలు రావడంతో గురుకుల పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు కూడ ఆసక్తి చూపడం అభినందనీయమని



అన్నారు. కారుణ్య నియామక పత్రాలు పొందిన వారంతా తమ తమ విధులు సక్రమంగా నిర్వహించు కోవాలని గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి రోనాల్డ్ రోస్ సూచించారు. ప్రభుత్వ స్ఫూర్తి, లక్ష్యాన్ని ప్రతి ఒక్కరికి తెలియ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యదర్శి హన్మంత్ నాయక్, గురుకుల విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# మమ్మల్ని బదిలీ చేయండి...

### మీ పుట్టిన రోజు కానుకగా ఇవ్వండి : అసెంబ్లీ ముట్టడిలో టీచర్ల ప్లకార్డుల ప్రదర్శన

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): 317 జీవోకు వ్యతిరేకంగా రాష్ట్రం లోని ఉపాధ్యాయ సంఘాలు అసెంబ్లీ ముట్టడికి యత్నించాయి. అలాగే స్పౌజ్ బదిలీలను సక్రమంగా జరపాలని..సొంత జిల్లాలో ఉద్యోగాలకు పంపాలని టీచర్లు డిమాండ్ చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సొంత జిల్లాలకు పంపాలని ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో అసెంబ్లీ ముందు ఉద్రిక్తత ఏర్పడింది. అసెంబ్లీ ముట్టడికి వచ్చిన టీపీయూఎస్, జీవో 317 బాధిత ఉపాధ్యాయులందరిని పోలీసులు అరెస్ట్ చేశారు. బలవంతంగా గాంధీనగర్ పీఎస్‌కి తరలించారు. అంతకు ముందు ఉపాధ్యా య సంఘాలు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. పలు డిమాండ్లు నెర వేర్చాలని కోరుతూ జీవో నెం.317 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ బాధి తులు అసెంబ్లీకి ర్యాలీగా వెళ్లారు. ర్యాలీలో భాగంగా ఉపాధ్యాయులు, సీఎం కేసీఆర్ ఫేస్ మాస్క్‌ను ధరించి నిరసన తెలిపారు. జీవో నెం.317 వల్ల స్థానికతను కోల్పోయామని టీచర్లు ఆవే దన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆందోళన చేస్తోన్న టీచర్ల దగ్గర్నుంచి ఫేస్ మాస్కులను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. అనంతరం అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# పంచాయితీరాజ్ చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్,ఫిబ్రవరి11(ప్రజామంటలు): పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా ఆరు గ్రామ పంచాయతీల ఏర్పాటుకు పంచాయతీరాజ్ చట్టంలో సవరణలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టారు. సవరణ బిల్లును సభ ఆమోదించింది. దీంతో భద్రాచలం మండలంలో భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్, బూర్గంపాడు మండలంలో సారపాక, ఐటీసీ, ఆసిఫాబాద్ జిల్లాలో రాజంపేటను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్ట సవరణ బిల్లును కూడా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# నకిలీ పత్తివిత్తనాల పట్టివేత

మంచిర్యాల,ఫిబ్రవరి11(ప్రజామంటలు): మంచిర్యాల జిల్లా తాండూర్ లో పోలీసులు 5 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేశారు. తాండూరు నుంచి బీటీ -3 నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందించింది. దీంతో టాస్క్ ఫోర్స్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై లచ్చన్న, బోయపల్లి బోర్డు వద్ద మంచిర్యాల వైపు వస్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఓ కారు, బొలెరో వాహనంలో రూ.10 లక్షల విలువైన 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు పట్టుబడ్డాయి. పోలీసులు వాటిని సీజ్ చేసి.. నిందితులు శ్రీరాముల నవీన్, ఒడ్నాల రాకేశ్, మోర్ల వెంకటస్వామిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

## బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో జిల్లా షీ టీం, పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమాలు

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో జిల్లా షీ టీం, పోలీస్ కళాబృందం వారు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా షీ టీం, పోలీస్ కళాబృందం




వారు, డయల్ 100 పై, ఆత్మహత్యలు నివారణ, షీ టీమ్ యొక్క పని తీరు గురించి, సైబర్ నేరాల నియంత్రణ మరియు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన మరియు ట్రాఫిక్ నియమాల గురించి అలాగే పోలీస్ ఆధునిక చట్టలపైన పోలీస్ కళాబృందం సభ్యులు ఆట పాటలతో ప్రజలను చైతన్య పరిచినారు. ఈ యొక్క కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ వలీ బేగ్, కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కు ఘన సన్మానం చేసిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పిసి హనుమంత రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పబ్బ శివానందం, గంటెడి రాజమోహన్, నల్ల లక్ష్మీనారాయణ, రాజయ్య, గంగారాం

## తొలితరం స్వయం సేవక్ జైన యాదగిరికి ఘనంగా నివాళులు


**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామ ప్రాంత మొదటి తరం స్వయం సేవక్ జైన యాదగిరి శివైక్యం పొందగా వారికి ఆర్ ఎస్ఎస్ ప్రముఖులు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల



శ్రీనివాస్ గుప్త, గొట్టిముక్కల భాస్కర్, తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల క్షేత్ర ప్రచారక్ ప్రముఖ్ కేంద్రం, రాంపల్లి మల్లికార్జున్, తెలంగాణ ప్రాంత కార్యకారిని సభ్యులు కేంద్రం, అప్పాల ప్రసాద్, తెలంగాణ ప్రాంత సామాజిక సమరసత కన్వీనర్ కేంద్రం శ్రీ కడమంచి విఘ్నేశ్వర్, వరంగల్ విభాగ్ ప్రచారక్ కేంద్రం ఇతర జనగామ పుర ప్రముఖులు, స్వయం సేవకులు, ప్రచారకులు, పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి స్వర్గ ప్రాప్తి కలగాలని వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆశిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని శనివారం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నాపై నమ్మకంతో ప్రభుత్వ విప్ గా నియమించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, సహకరించినటువంటి మంత్రి కేటీఆర్, హరీష్ రావు, గంగుల కమలాకర్, కొప్పుల



ఈశ్వర్ మరియు బోయినపల్లి వినోద్ కుమార్ లకు కృతజ్ఞుతుడనై ఉంటాను అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు ఏ బాధ్యతను ఇచ్చిన సమర్థవంతంగా నిర్వహిస్తానని, అలాగే నాకు వెన్నుదన్నుగా ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకునే మా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని తెలిపారు.

## లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్

◆ **లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు**

హన్మకొండ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు): లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఇ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు లయన్స్ గవర్నర్ కన్న పరశురాములు తెలిపారు. అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో గల 320ఎఫ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర పరిదిలో గల ఏడు లయన్స్ జిల్లాల గవర్నర్ ల సారథ్యంలో తొలివిడత ఈ వేస్ట్ వస్తువుల సేకరణ ఈ నెల 13 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసలు ఇ-వేస్ట్ అంటే ఏమిటి? మనం వాడకుండా లైఫ్ అయిపోయిన, నిరూపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు. ఇ-వేస్ట్ అంటే విలువైన, విషపూరిత పదార్థాల మిశ్రమం. ఇ-వేస్ట్‌లో సగానికి పైగా ఇనుము, ఉక్కు, ప్లాస్టిక్‌లు, రాగి, అల్యూమినియం వంటి ఇతర లోహాలు ఉంటాయి. వీటిని తీసేయగా మిగిలిన వాటిలో పాదరసం, సీసం, కాడ్మియం, పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్, డయాక్సిన్‌లు వంటి ప్రమాదకరమైన పదార్థాలు ఉంటాయి. ఇవి మానవులకు ప్రాణహాని కలిగించగలవు. మీరు మీ పాత ఎలక్ట్రానిక్ వస్తువులను పాత సామాన్ల వ్యక్తికి అమ్మడం వలన వారు వాటిలోని లోహాలను తీస్కొని మిగిలిన పదార్థాలను చెత్తలో, నదులలో, చెరువుల్లో కలిపేస్తారు. వాటిని సరిగా రీసైకిల్ చేయకపోవడం వలన వాటి నుండి విలువడే విష రసాయనాలు, వాయువులు పర్యావరణానికి పెనుముప్పు



కలిగిస్తాయి. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రపంచవ్యాప్తంగా ఇ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ ని నిర్వహిస్తుంది. దీంట్లో కలెక్ట్ చేసిన వస్తువులని గవర్నమెంట్ అఫ్ ఇండియాతో భాగస్వాములు అయిన రిసైక్లింగ్ పార్టనర్స్ తో కలిపి సేఫ్ డిస్పోజ్ చేయబడును. ప్రతి వస్తువుకి ఒక మొక్క నాటబడును. మన ఇంట్లో నిరూపయోగం గా వున్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు (మొబైల్ ఫోన్స్, టివిలు, లాప్ టాప్ లు, పవర్ బ్యాంక్స్, చార్జర్స్, మానిటర్స్, ప్రింటర్స్, గృహోపకరణాలు, కేబుల్స్ ఏవైనా) వాటిని జనగామ జిల్లా కేంద్రంలో ఈ దిగువ తెలిపిన పాయింట్ లలో ఇచ్చి ఈ బృహత్కార్యంలో పాలు పంచుకోగలరు. కన్నా ప్రింటింగ్ ప్రెస్, దుర్గమ్మ గుడి దగ్గర, 9396723272,ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ, సూర్యాపేట రోడ్, 9490124838,సన్నీ మెడికల్ హాల్, స్వర్ణ కళా మందిర్ రోడ్9849154859, మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్, హైదరాబాద్ రోడ్, 9246968605, గంగిశెట్టి చిరంజీవులు ఆడిటర్స్, ఓల్డ్ ఆంధ్రా బ్యాంకు దగ్గర, 9849156234, మరిన్ని వివరాలకు పై నెంబర్ లలో సంప్రదించాలని కన్న పరశురాములు తెలిపారు. అవిభక్త వరంగల్ జిల్లాలో తొర్రూరు, మహబూబాబాద్, ములుగు, వరంగల్, హన్మకొండలో సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వివరాల కోసం జిల్లా కోఆర్డినేటర్ కటంగురు రాంగోపాల్ రెడ్డి 9492447099 లో సంప్రదించవచ్చునని లయన్స్ గవర్నర్ తెలిపారు.

## విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

● **జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశం**

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా ఉమెన్ సెఫ్టీ వింగ్ మరియు స్కూల్ ఎద్యుకేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రతపై శిక్షణతో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు ఆన్లైన్ శిక్షణ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ.... సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య పరచడమే సైబర్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అందులో బాగంగా విద్యార్థి దశలోనే చిన్నారులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఉమెన్ సెఫ్టీ వింగ్ తెలంగాణ పోలీస్ మరియు స్కూల్ ఎద్యుకేషన్ డిపార్టుమెంటు ఆద్వర్యంలో జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నుండి 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రత పై శిక్షణ తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు శిక్షణ అందజేయడం జరుగుతుంది. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలని అన్నారు. సైబర్ కాంగ్రెస్‌లో నేర్చుకున్న విషయాల్ని అంబాసిడర్లు తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి



ఉంటుంది అని అన్నారు. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మాత్రమే కాదు.. అందరికీ అవగాహన తప్పనిసరి అని ఎస్పీ గారు అన్నారు. ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని, ముఖ్యంగా ప్రజలు ఈ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ముందుస్తూ జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని అన్నారు.

## కార్మికుల సమస్యలు అసెంబ్లీలో లెవనెత్తండి

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** బిఎన్ఆర్కెఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం జనగామ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన చేపట్టారు. గతంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, ఎంఆర్ఓ,లేబర్ కమిషనర్ లకు వినతి పత్రాలు ఇచ్చామని,ఎ ఒక్కరు పట్టించుకోలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు భారత రాజ్యాంగం నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం మార్చి బడ్జెట్‌లో కార్మికులకు లక్ష బైకులు ఇస్తానని హామీ, మళ్లీ అసెంబ్లీ జరగుతున్న ఈ అంశం పై మంత్రి గాని ఓ ఎమ్మెల్యే గాని ముఖ్యమంత్రి గాని కార్మిక శాఖ మంత్రి మాట్లాడటం లేదని, తక్షణమే కార్మికుల అంశం మాట్లాడాలని ప్రతి ఎమ్మెల్యేను కోరుతా ఉన్నామన్నారు. 50 సంవత్సరాలు కార్మికునికి ఐదువేల రూపాయలు పింఛన్ సౌకర్యం, ప్రభుత్వం 2009లో కార్డు తీసుకున్నవి కార్డు తక్షణమే ఆన్లైన్ చేయాలని, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాచమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు వాతాల యాదగిరి, జిల్లా కోశాధికారి తూడి అంజయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల వెంకటస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి కొమ్మగల కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి కుంటి భీమయ్య, లింగాల ఘన్పూర్ మండల అధ్యక్షుడు జాగిలాపురం రమేష్, పల్లి మండల అధ్యక్షులు పసుల ఏలియా స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు చింతజోజి శ్రీమన్నారాయణ, పురం గ్రామ అధ్యక్షులు కుమ్మరికుంట సాయిలు నిడిగొండ గ్రామ అధ్యక్షుడు తిప్పారం ప్రకాష్



తూడి వేణుబాబు పులిగిల్ల శోభన్ బాబు స్పీడ్ కోర్ యాదగిరి పేట రాములు దౌపాటి వెంకన్న భూక్య రవి ఎడెల్లి యాకయ్య గాదే ఆదాం సముద్రాల చంద్రయ్య గాదే కృష్ణ, మునిగల వెంకటేష్, పండుగ రాజు, గొంగల శ్రీనివాస్, గడ్డం యాకయ్య, ఇనుముల శ్రీనివాస్, ఇనుముల బిక్షపతి, ఇనుముల నరసయ్య, మంద మల్లయ్య, నర అనిల్, బంద మహేందర్, తోకల రమేష్ పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ పార్లమెంట్ సభ్యుడు కానీ వ్యవహారం అన్ పార్లమెంటరీ

◆ **జెడ్పీ చైర్మన్ దావ వసంత**

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జగిత్యాల పర్యటనలో నిన్న ఎంపీ ధర్మపురి అరవింద్ బి.ఆర్.ఎస్. ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. కాంగ్రెస్ బీజేపీ నాయకుల తీరు గురిగింజ తీరుగా ఉంది. ఎంపీ అరవింద్ పార్లమెంట్ సభ్యుడు కానీ వ్యవహారం మరియు బాషా మాత్రం అన్ పార్లమెంటరీ అని అలాంటి ఎంపీ ఉండటం మన నిజామాబాద్ పార్లమెంట్ ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. దమ్ముంటే మాతో అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ విసిరారు. కవితక్క హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని జగిత్యాల అభివృద్ధిని చూడాలని ఎంపీ అరవింద్ కు ఆమె హితవు పలికారు. మరోసారి బి.ఆర్.ఎస్. ప్రభుత్వంపై గాని కవితక్క గారిపై చిల్లర వాక్యాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పసుపు బోర్డు తీసుకొని వస్తా అని రైతులను మోసం చేసిన దొంగ ఎంపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం బిజెపి లక్ష్యం. ఏనాడు పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై పోరాటం చేయని దొంగ ఎంపీ అరవింద్. రాబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మూడో స్థానం ఖాయమని ప్రజలు వారి అబద్దాలను, చెత్త మాటలను తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,





పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్లు సమిండ్ల వాణి శ్రీనివాస్, బండారి రజనీ నరేందర్, అడువాల జ్యోతి లక్ష్మణ్, మల్లికార్జున్, పిట్ట ధర్మరాజు, బోడ్ల జగదీష్, అల్లే గంగాసాగర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నాయకులు బాలే శంకర్, దూమల రాజ్ కుమార్, డిష్ జగన్, తొలిప్రేమ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మృతుని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్ధిక సహాయం అందించిన అడ్లూరీ శుక్రవారం మరణించిన ధర్మపురి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పసుల అనిల్ కుటుంబాన్ని



జగిత్యాల జిల్లా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు (మాజీ జెడ్పిచైర్మెన్) అడ్లురీ లక్ష్మణ్ కుమార్ పరామర్శించి అనిల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కాంట్రాక్టర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం గురించి సంబంధిత ఈఎన్సి అధికారుల దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు (మాజీ జెడ్పి చైర్మెన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనిల్ అంతిమయాత్ర లో పాల్గొని పాడె మోశారు. అదే విధంగా అనిల్ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.అనిల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దినేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ 20వ వార్షికోత్సవం, ఉచిత వైద్య శిభిరం

**కోరుట్ల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** పట్టణంలోని శివసాయి హాస్పిటల్ 20వ వార్షికోత్సవ సందర్భంగా కరీంనగర్ అపోలో హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత



వైద్య శిబిరన్ని ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, 2డిఏకో, ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిభిరంలో డాక్టర్ భోగ శ్రీలత, డా. భోగ శంకర్, డా. కే. వి. హరీష్, డా. సురేష్ గౌడ్, వాసుదేవారెడ్డి, సుబ్రత్ సొరెన్ మరియు శివసాయి, అపోలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ కాంతులతో వెదజిల్లుతున్న కాళేశ్వర క్షేత్రం

**మహాదేవపూర్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వర క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలకు



మరోవారం ఉండగా ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు ముందస్తుగా విద్యుత్ దీపాలను అమర్చడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయా, అన్నట్లుగా ఉంది ప్రధాన ఆలయానికి మునుపెన్నడూ లేని విధంగా పంచరంగులు వేయడంతో కళాకాంతులు వెలజిల్లుతున్నాయి.

## ఎస్ఎస్ఎస్ఎం డి.జి. స్కూల్లో నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఎస్ఎం డి. జి స్కూల్లో సోమవారం లీడ్ ఇండియా ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్ చారిచే నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.... వ్యక్తుల అభివృద్ధి దేశాభివృద్ధి అని అన్నారు. స్థిరమైన మరపురాని జీవిత నైపుణ్యాలను ప్రతి ఒక్కరు అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రపంచ నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచి అభ్యసన చేసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని బృందాలుగా చర్చించాలని స్వీయ పరిశీలన ద్వారా విషయాలను అవగాహన చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. రాజేందర్, బాపూరావు, నేరెళ్ల శ్రీనివాస్ చారి, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

# రి సర్వేలో అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లురాలే

**గడిపే మల్లేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

**హుస్నాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మునిసిపాలిటీ విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన అర్హుల రెండవ జాబితాలో పేదలకు రాలేదని కొన్ని వార్డులలో గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్నవారు అర్హుల జాబితాలో ఉన్నారు.మరింతగా సర్వే చేసుకొనుటకు సమయం ఇస్తే మళ్లీ గతంలోగే లబ్ధిదారుల జాబితాలో చాలా వరకు పొరపాట్లు ఉన్నాయనేది రుజువు అయ్యింది అని మొదటి సర్వేలో తప్పులు జరిగినాయనే మల్లి తప్పులు జరగవద్దని రెండో సర్వే చేశారు. ఈ సర్వేలో కూడా అవకతవకలు జరిగాయని అధికారులు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలి. రెండవ జాబితాలోనైనా అనర్హులను



తీసివేసి అర్హులను మాత్రమే ఉంచి మిగతా ఖాళీలలో అర్హులను మాత్రమే భర్తీ చేయాలని కోరారు. లేదంటే సీపీఐ తరుపున అవకతవకలపై ధర్నాలు, రాస్తారోకోలు, మున్సిపాలిటీ ముట్టడి చేస్తాం అని గడిపే మల్లేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్చరించారు.

## హైదరాబాదులో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావును కలిసిన ఎంపీపీ జాజాల భీమేశ్వరి

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (ప్రజామంటలు)** ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని



హైదరాబాదులోని అసెంబ్లీ ప్రాంగణంలో కోరుట్ల శాసనసభ్యులు గౌరవ కల్వకుంట విద్యాసాగర్ రావు ను ఇబ్రహీంపట్నం మండలం ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీలు పొన్ను కంటి చిన్న వెంకటి వెంకట్, తిమ్మని రాములు, అక్కినపల్లి జలేష్, వివేకవర్ధిని కోప్సన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి నాయకులు జాజాల జగన్ రావు, దేశెట్టి రాజారెడ్డి, మాలవత్ సుదర్శన్, బాసెట్టి గణేష్, భువనగిరి భూమేష్, బోరుగ%శీ% మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారం

**మెట్ పల్లి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో మెజిస్ట్రేట్ లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు మరియు క్రిమినల్ కేసులు పరిష్కారం



అయినవని మెట్పల్లి మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ వినీల్ కుమార్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా చాలా సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ద్వారా కేసులను పరిష్కారం చేసుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఆనంద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధవి, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటేశ్వర్లు, రాజ్ మహమ్మద్, వడ్డేపల్లి శ్రీనివాస్, వెంకటస్వామి, శంకర్ రెడ్డి, హఫీజ్, భానుమూర్తి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు మెసేజ్‌లను దయచేసి నమ్మొద్దు

**విద్యుత్ శాఖ ఎస్ఈ జి. సత్యనారాయణ**

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజా మంటలు):**
Notifications.
Dear Consumer Your Electricity Power will be disconnected. at 9:30 PM previous month bill was not update. please contact with our electricity officer number 6297961688 Thank You.



వాట్సాప్ లో గాని, మెసేజ్ లలో గాని పై విధముగా వచ్చే బూటకపు మెసేజ్ లకు, ఫేక్ నంబర్లకు విద్యుత్ వినియోగదారులు మోసపోవద్దని జి సత్యనారాయణ, ఎస్ఈ, టి ఎస్ఎన్పిడిసిఎల్, జగిత్యాల కోరారు. డిపార్ట్మెంట్ ఇలాంటి మెసేజ్ లు ఇవ్వదు. కావున కరెంట్ బిల్లులు వచ్చిన వెంటనే ఈ క్రింది ఆన్లైన్ పద్ధతుల ద్వారా చెల్లించాలని కోరారు. అనుమానస్పద మెసేజ్ వివరాలను వెంటనే దగ్గర లోని పోలీస్ స్టేషన్ లో తెలిపినచో తగు చర్యలు తీసుకొంటారు.

# మెపా జాబ్ మేళాకు విశేష స్పందన

**హనుమకొండ ఫిబ్రవరి 11 ( ప్రజామంటలు):** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం యూనియన్ (మెపా) ఆధ్వర్యంలో, జిల్లా లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో.. మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు రిక్రూట్మెంట్ కోసం.. వివిధ హెచ్ డీఎఫ్‌సీ, ఐసిఐసీఐ, ఎస్‌బీఐ లైఫ్, ఎస్‌బీఐ కార్డ్, జీయో, శ్రీరాం తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్‌లోని వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి 200 మందికి పైగా ఉద్యోగార్థులు 60 మంది ఎంపిక అయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.... మెపా ఎజెండా అయిన విద్యా, ఉపాధి, ఉద్యోగ, సాధికారత లక్ష్యంగానే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఆ దిశగానే ఈ ఏడాది 10వేల మందికి రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ముదిరాజ్ యువతీ, యువకులు తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాల్లో స్థిర పరడాలని, తద్వారా ముదిరాజ్ సమాజ ఉన్నతికి కృషిచేయాలని









దిశగా కార్యాచరణ చేశామన్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ 2022-23 సంవత్సరాన్ని మెపా ఉద్యోగనామ సంవత్సరంగా తన ఎజెండా ప్రకటించి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ప్రప్రథమంగా సిద్దిపేట జిల్లాలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా విజయవంతం అయిందని, ఈ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకుని ,తెలంగాణ రాష్ట్రమంతటా అన్ని జిల్లాల్లో జాబ్ మేళాలకు ఏర్పాటు చేయడానికి కోరారు. జాబ్‌మేళాకు హాజరైన ఉద్యోగార్థులను వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ చేసిన అనంతరం 60 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఇందులో మొదటి విడతగా తొలిరోజు 30 మందికి అక్కడిక్కడే ఆఫర్‌లెటర్లు అందజేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి మరుసటి రోజు ఆఫర్ లెటర్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెపా ప్లేస్‌మెంట్‌సెల్ కన్వీనర్ నర్సింహుల రాకేష్, డాక్టర్ కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో ఎస్సీ కమిషన్‌కు అధికారం లేదు

- హైకోర్టు

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** ఉద్యోగుల సర్వీస్ కు సంబంధించిన కేసుల్లో ఉత్తర్వులు జారీ చేసే అధికారం జాతీయ ఎస్సీ కమిషన్ కు లేదని హైకోర్టు స్పష్టం చేసిందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ సంస్థలైన టీఎస్ జెన్ కో,టి ఎస్-ఎస్ పిడిసి ఎల్, ఎన్.సి.డి.సి.ఎల్. లలో సీనియారిటీని మెరిట్ ఆధారంగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో పలు జీవోలు జారీ చేసింది.ఈ జీవో లను సవాల్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల సంక్షేమ సంఘం జాతీయ ఎస్సీ కమిషన్ ను ఆశ్రయించింది. వాటిపై జాతీయ ఎస్సీ కమిషన్ యధాతథ స్థితిని విధించింది. దాంతో ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో జోక్యం చేసుకునే అధికారం జాతీయ ఎస్సీ కమిషన్ కు లేదని పేర్కొంటూ ఓసి, బి.సి. ఉద్యోగుల జేఏసీ కి చెందిన



హరి అశోక్ కుమార్ తెలిపారు.

ప్రతినిధులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ని విచారణ చేపట్టిన జస్టిస్ కె. శరత్ ధర్మాసనం ఉద్యోగుల సర్వీస్ కేసుల్లో జోక్యం చేసుకునే అధికారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ లకు లేదని అంటూ సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో చెప్పిన విషయాన్నిన్ గుర్తు చేసింది. ఈమేరకు ఎస్సీ కమిషన్ ఉత్తర్వులపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసిందని ఉద్యోగుల సమాచారం కోసం

## జిల్లా కలెక్టరేట్‌కు సమాచార కమీషన్ తాఖీదులు

- ఒకే పిర్యాదుదారునిచే 8 నోటీసులు
- 16న సమాచార కమీషన్ ముందు హాజరు కావాలి
- కలెక్టరేట్ అధికారులకు ఆదేశాలు
- ఉన్నతాధికారులకు చుట్టుకుంటున్న బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం

**బుగ్గారం ఫిబ్రవరి 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ హైదరాబాద్ నుండి జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కు తాఖీదులు జారీ అయ్యాయి. చుక్క గంగారెడ్డి అనే ఒకే ఒక్క పిర్యాదుదారునిచే జిల్లా కలెక్టరేట్ లోని ప్రజాసమాచార అధికారికి ఒకేసారి ఎనిమిది నోటీసులు జారీ కావడం అధికారులను కలవరపెడుతోంది. ఈనెల 16న ఉదయం 10-00 గంటలకు సంబంధిత రికార్డుల సమాచారంతో సహా హైదరాబాద్ లోని సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల ద్వారా ఆదేశించారు. బుగ్గారం గ్రామపంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం విషయంలో పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి దాఖలు చేసిన 16 అప్పీళ్లలో కేసులు నమోదు చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ మొదటగా ఈ ఎనిమిది నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. మరో ఎనిమిది కేసులకు సంబంధించిన నోటీసులు ఇంకా జారీ కావాల్సి ఉన్నట్లు సమాచారం. గ్రామ, మండల అధికారులే కాకుండా జిల్లా ఉన్నతాధికారులు కూడా రాజకీయ ఒత్తిళ్లకు బలై కోరిన సమాచారం పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి కి ఇవ్వకుండా ఆపి, సమాచార హక్కు చట్టాన్ని కూడా ఉల్లంఘించినందులకే ఈ కేసులు నమోదయ్యాయని ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. గతంలో కూడా బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగం విషయంలో సమాచార కమీషన్ పంచాయతీ అధికారులకు మూడు ఆర్డర్లు కూడా జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా అధికారులు, ఉన్నతాధికారులు అవినీతికి పాల్పడి, రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గి బుగ్గారం జిపి నిధుల దుర్వినియోగాన్ని





కప్పిపుచ్చుతున్నారని చుక్క గంగారెడ్డి ఈసందర్భంగా ఆరోపించారు. ఏది ఏమైనా ప్రజా ప్రతినిధులు చేసిన నిధుల దుర్వినియోగం కాస్త అధికారుల, ఉన్నతాధికారుల మెడకు ఉచ్చుగా బిగుస్తోంది. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల మీద లోకాయుక్తలో కూడా కేసులు నమోదు అయ్యాయి. బుగ్గారం గ్రామపంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం ఇంకా ఎంత దూరం పోతుందో.... చివరకు ఎవరి మెడకు చుట్టుకుంటుందో... ఎవరిని బలిగొంటుందో కాస్త వేచి చూడాల్సిందే...

## జెండా లోనే కాదు ఎజెండాలో కూడా వైయస్సార్ ఉన్నారు

- వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ

**తరిగొప్పుల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల శనివారం ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా నర్మెట్ట మండలంలోని అగాపేటా నుండి తరిగొప్పుల మండలంలోని పోతరం వరకు పాదయాత్ర చేశారు. తరిగొప్పుల మండల లోని స్థానిక బస్టాండ్ ఆవరణ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రస్థానం పాదయాత్ర తరిగొప్పులలో 3700 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందనరు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 13 సంవత్సరాలు గడిచిన గాని ఇంత మంది గుండెల్లో జీవించి ఉండడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత కరెంటు వైద్యము విద్య ఫీజు రీయంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ తదితర పథకాలను ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో నిలిచాడు అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రైతుల రుణమాఫీ, మహిళల పావుల వడ్డీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాలు, పోడు భూముల పట్టాలు, 57సంవత్సరాల దాటిన వారికి వృద్య పెన్షన్, మరియు రైతులకు ఉచితంగా ఎరువులు అని ఏ ఒక్క మాట కూడా నిలబెట్టుకోకుండా ఫామ్ హౌస్ లకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. రైతులు వ్యవసాయం చేయాలంటే ఎరువులు సబ్సిడీ లేక అప్పులు తెచ్చి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక తల్లడీలుతున్నారు. 1లక్ష 91 వేల ఉద్యోగాలు ఉన్నప్పటికీ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను ప్రభుత్వం బాధిస్తుందన్నారు. బంగారు తెలంగాణ కేవలం వారి కుటుంబానికి పరిమితమైందన్నరు. మిగులు బడ్జెట్ గా ఉన్నటువంటి తెలంగాణ ప్రస్తుతం అప్పుల కుప్పగా తయారైందన్నరు. తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి లు టిఆర్ఎస్ పార్టీకి లోబడి రాజకీయాలను చేస్తున్నయని. ప్రశ్నించ కుండా కాంగ్రెస్ బిజెపి స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. మళ్లీ తెలంగాణలో సంక్షేమ పథకాల కోసం పెట్టినటువంటి పార్టీ జెండాలోనే కాదు ఎజెండాలో కూడా వైయస్ రాజశేఖర్ రెడ్డి



ఉన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మీ ముందుకు వచ్చానని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. జనగాం జిల్లా అధ్యక్షుడు గౌరవమైన సమ్మయ్య, రాష్ట్ర నాయకులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





హుజురాబాద్ కోర్టులో జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 498 కేసులు పరిష్కారమైనట్లు తెలిపిన సీనియర్ సివిల్ జడ్జి దీవి నాగేశ్వరరావు. పాల్గొన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య మరియు లోక్ అదాలత్ సభ్యులు అరుణ్ కుమార్, గాయత్రి అలాగే వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల అధికారులు, కక్షిదారుడు

## వివాహిత ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల కేంద్ర వడ్డెర కాలనీకి చెందిన బోదాసు సోనీ భర్త వెంకటేష్ వయసు 26 సం. గ్రామం ఇబ్రహీంపట్నం కాగా ఆమెకు ఇద్దరు కొడుకులు కలరు. భర్త వెంకటేష్ బతుకుదెరువు కోసం సంవత్సరం క్రితం గల్ఫ్ దేశం వెళ్ళినాడు. శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినది. తన యొక్క ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితి



ఎప్పుడూ మంచిగా ఉండనందున మరియు ఎన్ని హాస్పిటల్లో తిరిగిన వారి ఆరోగ్యం బాగుపడనందున భర్త బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశం నుండి పంపిన డబ్బులు అన్నియు ఖర్చు చేసినా కానీ పిల్లల ఆరోగ్యం బాగు అవకపోవటంతో జీవితంపై విరక్తి చెంది మధ్యాహ్నం 12 గంటల సమయంలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకుని చనిపోయినది. మృతురాలి తల్లి అలకొండ లక్ష్మి, జగ్గసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమా సాగర్ కేసు నమోదు చేసారు.

## క్యాన్సర్ పేషంట్లకు కేంద్రం సాయం

**ప్రధాని మోడీకి కృతజ్ఞతలు**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 11 ( ప్రజామంటలు):** క్యాన్సర్ తో బాధపడుతున్న పేషంట్ల వైద్యం కోసం రూ 15 లక్షల వరకు సాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని బీజేపీ నాయకులు, ఆలిండియా ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా దేశంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దేశ ప్రజలు ఎల్లవేళలా ఋణపడి ఉంటారని అన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన నాగుర్ల

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 11 ( ప్రజామంటలు):** చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన సంస్థ చైర్మన్ నాగూర్ల వెంకన్న, శనివారం ఆశీర్వదించారు. సూరారం గ్రామానికి చెందిన హింగే రవి సునీత



దంపతుల, కుమార్తెలు శ్రీనిక, శరణ్య లను, వెంకన్న ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బూర్గుల రామారావు, ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, ఉపాధ్యక్షులు హింగె భాస్కర్, సుక్కినే సుధాకర్ రావు, కార్యదర్శి పేర్వల లింగమూర్తి, కండేరావు, తదితరులు ఉన్నారు.

## గాంధీలో కాలం చెల్లిన మందుల కలకలం

**ఆ మందులు తమవి కావన్న సూపరింటెండెంట్**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 11 ( ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో కాలం చెల్లిన మందుల వ్యవహారం కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. వనస్థలిపురం కు చెందిన శివకుమారి (65) అనే పేషంట్ తనకు గాంధీ ఆసుపత్రిలో డేట్ ఎక్స్పైరీ అయిన ఇన్సులిన్ మందులను ఇచ్చారని, సదరు ఇన్సులిన్ ఇంజక్షన్లపై 2021లో గడువు తేది ముగిసినట్లుగా ఉందని ఆరోపణలు చేసింది. ఎక్స్పైరీ డేట్ చూసి, వాటిని వినియోగించలేదని, లేనట్లయితే పరిస్థితి మరోలా ఉండేదని వాపోయారు. అయితే ఈ ఆరోపణలను గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు ఖండించారు. ఈవిషయమై వెలుగు ఆయనను సంప్రదించగా వివరణ ఇచ్చారు. ఫిజిషియన్ శాంపుల్ మందులను తాము పేషంట్లకు ఇవ్వమని, అసలు సదరు మందులు ప్రభుత్వం సరఫరా చేసినవి కావని, అవి ఒక్క గాంధీ ఆసుపత్రియే కాకుండా రాష్ట్రంలో ఏ ప్రభుత్వ దవాఖాన కూడా ఇచ్చింది కాదని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో మందుల గడువు తేదిలు, వాటి నిర్వహణ తదితర అంశాలను నిరంతరం ఆర్ఎంవో లు, మెడికల్ స్టోర్ సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని, గడువు ముగియడానికి 6 నెలల ముందే ఈ-ఔషది పోర్టల్ లో సదరు మందుల వివరాలను తెలియచేస్తుందన్నారు. గడువు ముగిసే 6 నెలల ముందుగానే తాము మందులను రిటర్న్ చేసి, వాటి స్థానంలో ఆసుపత్రికి అవసరమైన మందుల కోసం ఇండెంట్ పెడతామన్నారు.



**మరి ఆ మందులు ఎక్కడివి..?**

డేట్ ఎక్స్పైరీ అయిన మందులు ప్రభుత్వం సరఫరా చేసినవి కావని వైద్యాధికారులు కుండబద్దలు కొట్టినట్లుగా చెబుతుండగా, అసలు అవి ఎక్కడి నుంచి వచ్చాయో అన్నది తెలియాల్సి ఉంది. దయాబెటిక్ డే సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ప్రైవేట్ మెడికల్ రిప్రజెంటివ్ లు సదరు ఇన్సులిన్ మందులను ఆసుపత్రిలో ఫిజిషియన్ శాంపుల్స్ కింద పంపిణీ చేసినట్లుగా పలువురు భావిస్తున్నారు. అయితే ఆ మందుల గడువు తేదిలను చూడకుండా వైద్యసిబ్బంది పేషంట్లకు ఇచ్చి ఉండవచ్చని సమాచారం. ఇలా ఎంత మందికి ఇచ్చారో ప్రశ్నగానే ఉంది.



# వరల్డ్ బెస్ట్ హైస్పీడ్ ఇ-కార్‌లో రామ్ చరణ్ రైడ్



ఖరీదైన కార్లలో ప్రయాణించడం రామ్ చరణ్ లాంటి టాప్ సెలబ్రిటీకి నిత్యకృత్యం. ఆస్టన్ మార్టిన్- వరల్డ్ క్లాస్ బెంజ్-రేంజ్ రోవర్- ఆడి సహా అరుదైన కార్లతో అతడి ఇంటి గ్యారేజీ ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉంటుంది. చరణ్ వద్ద సుమారుగా రూ. 3.2 కోట్ల విలువైన ఆస్టన్ మార్టిన్ వింటేజ్ ఎస్ కారు.. రూ. 2.75 కోట్ల ఖరీదు చేసే రేంజ్ రోవర్ వోగ్ ..రూ. 1.75 కోట్ల విలువైన %దీవీఔ% 7 సిరీస్ లో కార్.. 90 లక్షల విలువైన మెర్సిడెస్ బెంజ్ జీఎల్ఇ 450 ..70లక్షల ఖరీదైన ఆడి క్యూ7.. 95 లక్షల విలువైన మెర్సిడెస్ బెంజ్ జీఎల్ఎస్ కార్లు గ్యారేజీలో ఉన్నాయి. కానీ వీటన్నిటినీ కాదని అతడు మరో లగ్జరీ ఇ-కార్ పై మనసు పారేసుకున్నాడు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా నడిచే తొలి ఇ-కార్ ని అతడు స్వయంగా డ్రైవ్ చేసాడు. క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్.. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ – ఆనంద్ మహీంద్రా తదితరులతో కలిసి రామ్ చరణ్ ఈరోజు మహీంద్రా గ్రూప్ %+వఱ%3 ఫార్ములా %జు% రేసింగుకి హాజరయ్యారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇ-కారు 'బాటిస్టా'లో చరణ్ రైడ్ చేసాడు. చరణ్ కారులో కూర్చొని ఉన్న ఫోటోలను పోస్ట్ చేయగా అవి అంతర్జాలంలో వైరల్ గా మారాయి. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఈ-కారు బాటిస్టాను రైడ్ చేసినందుకు ధన్యవాదాలు! అంటూ చరణ్ ఆనందం వ్యక్తం చేసారు. 'ఎంత తెలివైన రేస్! ఈరోజు ఫార్ములా %జు%లో ఏమహేంద్ర రేసింగ్ ని మాస్టర్ బ్లాస్టర్ ఏసచిన్ టెండూల్కర్ తో కలిసి చూడడం చాలా థ్రిల్లింగ్ గా ఉంది" అని చరణ్ వ్యాఖ్యానించారు. ఈ ఈవెంట్ నుండి మరిన్ని ఫోటోలను షేర్ చేసిన చరణ్ మన దేశానికి.. మన రాష్ట్రానికి మన హైదరాబాద్ నగరానికి ఎంతటి గర్వకారణం అంటూ ఇ-కార్ రేసింగ్ పై ప్రశంసలు కురిపించారు.ఇలాంటి ఒక గొప్ప ప్రయత్నం చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశంసించారు. చరణ్ నటిస్తున్న ఆర్.సి 15 కోసం ఫార్ములా ఇ- రేసింగ్ కార్ ని దర్శకుడు శంకర్ ఉపయోగిస్తారేమో వేచి చూడాలి.

# విజువల్ వండర్‌గా శాకుంతలం



స్టార్ కథానాయిక సమంత శకుంతల పాత్ర పోషిస్తున్న చిత్రం 'శాకుంతలం'. దుష్యంతుడిగా దేవ్ మోహన్ నటించారు. గుణశేఖర్ దర్శకుడు. దిల్‌రాజు సమర్పణలో నీలిమ గుణ నిర్మించారు. ఏప్రిల్ 14న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. ఇదో విజువల్ వండర్. త్రీడీ టెక్నాలజీతో రూపొందించాం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కీ, పాటలకు మంచి స్పందన వచ్చింది. మోహన్‌బాబు, ప్రకాశ్ రాజ్, గౌతమి, మధుబాల.. వీళ్లంతా కీలక పాత్రల్లో కనిపిస్తారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ యువరాజు భరతుడి పాత్రలో మెరవబోతోంది. మ్యూజికల్‌గానూ కొత్త అనుభూతి ఇచ్చే సినిమా అవుతుందని గుణశేఖర్ తెలిపారు. సంగీతం: మణిశర్మ. ఇప్పుడు గుణశేఖర్ తెరకెక్కించిన శాకుంతలం కోసం కళ్లు భైర్లు కమ్మే సెట్లు వేశారని గుసగుస ఉంది. భారీ రాజ ప్రాకారాలను విజువల్ గ్రాఫిక్స్ లో క్రియేట్ చేసినా వాటి మోడల్ డయాగ్రమ్స్ మాత్రం నిర్మించేందుకు కోట్లు ఖర్చు చేశారు.గుణశేఖర్ తెరకెక్కించిన శాకుంతలం కోసం కళ్లు భైర్లు కమ్మే సెట్లు వేశారని గుసగుస ఉంది. భారీ రాజ ప్రాకారాలను విజువల్ గ్రాఫిక్స్ లో క్రియేట్ చేసినా వాటి మోడల్ డయాగ్రమ్స్ మాత్రం నిర్మించేందుకు కోట్లు ఖర్చు చేశారు.

# హిందీ ఛత్రపతి.. తేల్చుకునే టైమ్ దగ్గరపడింది

బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా వివి వినాయక్ దర్శకత్వంలో బాలీవుడ్ లో సినిమా తెరకెక్కిన సంగతి తెలిసిందే. రాజమౌళి చత్రపతి మూవీ రీమేక్ గా ఈ సినిమాని భారీ బడ్జెట్ తోనే తెరకెక్కించారు. పెన్ స్టూడియో ఈ సినిమాని నిర్మించింది. పూర్తిగా బాలీవుడ్ క్యాస్టింగ్ తోనే ఈ సినిమాని తెరకెక్కించారు. ముంబై బ్యాక్ డ్రాప్ లో మాఫియా కథాంశంతో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఈ సినిమా ఉంది.ఇక చత్రపతి రీమేక్ తో బాలీవుడ్ లో గ్రాండ్ గా ఎంట్రీ ఇవ్వొచ్చు అని బెల్లంకొండ బాబు భావిస్తున్నారు. అయితే ఈ సినిమాపై ఎందుకనో ఇప్పటి వరకు ఎలాంటి బజ్ లేదు. నిజానికి సినిమా షూటింగ్ సమయంలో కూడా ఈ రీమేక్ పై పెద్దగా బజ్ లేదు. అయితే ఎప్పుడు రిలీజ్ చేసేది కూడా ఇంకా ఖరారు కాలేదు. అయితే తాజాగా బిటౌన్ లో వినిపిస్తున్న కథనం ప్రకారం ఈ సినిమాని నేరుగా థియేటర్స్ లో రిలీజ్ చేయడానికి నిర్మాత కొంత భయపడుతున్నట్లుగా తెలుస్తుంది. థీయాట్రికల్ రైట్స్ ని కొనడానికి డిస్టిబ్యూటర్స్ ఎవరూ కూడా ముందుకి రావడం లేదని టాక్. చాలా కాలం నుంచి వెయిట్ చేస్తున్న ఎవరూ ఆసక్తి చూపించకపోవడంతో ఇప్పుడు డైరెక్ట్ గా ఒటీటీలో రిలీజ్ చేయడానికి నిర్మాత రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు టాక్ వినిపిస్తుంది. అవసరం అయితే మరల హిందీతో పాటు అన్ని భాషలలో డబ్ చేసి ఒటీటీకి అమ్మేయాలని అనుకుంటున్నట్లు సమాచారం. సినిమాకి పెట్టిన పెట్టుబడి అయినా వస్తే చాలు అనే ఉద్దేశ్యంతో ఒటీటీ డీల్ కుదుర్చుకునే పనిలో నిర్మాత ఉన్నారని బిటౌన్ లో వినిపిస్తున్న మాట. అయితే ఛత్రపతి రిలీజ్ తర్వాత వచ్చే బజ్ చూసుకొని నెక్ట్స్ తెలుగులో చేయబోయే సినిమాలని పాన్ ఇండియా లెవల్ లో బెల్లంకొండ శ్రీనివాస్ ప్లాన్ చేసుకోవాలని అనుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఆ మధ్య టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ అంటూ ఒక పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు. అయితే ఆ కథని రవితేజతో చేస్తూ ఉండటంతో ఎందుకనో బెల్లంకొండ శ్రీనివాస్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది.

# మహేశ్ సినిమా కోసం భారీ ఇంటి సెట్



మహేశ్ సినిమాకోసం త్రివిక్రమ్ శ్రీనివాస్ ఓ ఇంటి సెట్ ని ప్లాన్ చేశారని టాలీవుడ్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అది కూడా ఎస్.ఎస్.ఎం.బి 28 మూవీ కోసం అతడు ఇలాంటి సాహసం చేస్తున్నారు. ఇది పల్లెటూరిలో భారీ మండువా ఇల్లు. హైదరాబాద్ ఔటర్ లో మునుపెన్నడూ చూడనంత భారీగా దీనిని నిర్మిస్తున్నారని సమాచారం. దీనికోసం ఏకంగా 10 కోట్లు వెచ్చిస్తున్నారంటే అర్థం చేసుకోవాలి ఈ సెట్ ప్రాముఖ్యత. మెజారిటీ పార్ట్ చిత్రీకరణ ఈ భారీ ఇంట్లోనే జరుగుతుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. మహేశ్- త్రివిక్రమ్- పూజా హెగ్డే కాంబినేషన్ లో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తోంది. తొలి షెడ్యూల్ చిత్రీకరణ ఇటీవల సారథి స్టూడియోలో పూర్తయింది. ఈ స్టూడియోలో గ్రామీణ నేపథ్యంలోని పాతకాలపు డాబా ఇల్లు నిర్మించారు. రెండో షెడ్యూల్ చిత్రీకరణ ఈ నెల 20న ప్రారంభం కానుంది. దీనికోసం నగర శివార్లలో భారీ సినిమా సెట్ ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఇంటి సెట్ నిర్మాణ బ్జడెట్ 10 కోట్లు ఖర్చవుతోందిట. మునుపెన్నడూ ఇంత భారీ పరిమాణంలో ఇంటి సెట్ ని ఎవరూ చూడలేదు. కొన్ని వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సెట్ ని నిర్మిస్తున్నారని ఒకే-అంతస్తుతో నిర్మాణం ఆహ్లాదకరంగా కనిపిస్తుందని తెలిసింది. త్రివిక్రమ్ తో సినిమాని శరవేగంగా పూర్తి చేసి తదుపరి రాజమౌళితో మూవీ కోసం మహేష్ తన షెడ్యూల్‌ని సిద్ధం చేస్తారు. దానికోసం రేయింబవళ్లు శ్రమిస్తున్నారని తెలిసింది.

## బిచ్చగాడు-2 షూటింగ్ మొదలు



కొన్ని సినిమాలు సైలెంట్‌గా వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయాలు సాధిస్తుంటాయి. అలాంటి సినిమాల్లో 'బిచ్చగాడు' ఒకటి. ఎలాంటి ప్రమోషన్లు లేకుండా రిలీజైన ఈ సినిమా టాలీవుడ్‌లో తిరుగులేని విజయాన్ని సాధించింది. అప్పట్లో ఈ సినిమాకు పోస్టర్‌లు కూడా ఎక్కువగా అతికించలేదు. కేవలం గోడలపై బిచ్చగాడు సినిమా విడుదల అంటూ రాసారు. అలా లో ప్రమోషన్‌లతో ఈ సినిమా విడుదలైంది. తొలిరెండు రోజులు థియేటర్‌లలో జనాలే లేరు. కానీ ఆ తర్వాత మౌత్ టాక్‌తో జనాలు థియేటర్‌లకు రావడం మొదలుపెట్టారు. రూ.2.2 కోట్ల బిజినెస్ జరుపుకున్న ఈ సినిమా తెలుగులో రూ. 14కోట్లకు పైగా కలెక్షన్‌లు సాధించి ఘన విజయం సాధించింది. ఇక ఇప్పుడు పార్ట్-2 వచ్చేస్తుంది. విజయ్ ఆంటోని నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపు కుంటుంది. ఇటీవలే రిలీజైన టైటిల్ పోస్టర్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. కాగా తాజాగా చిత్రబృందం ఈ సినిమా నుండి స్నీక్ పీక్ అంటూ ఓ నాలుగు నిమిషాలు ఉన్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోతో మేకర్స్ సినిమాపై కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. బ్రెయిన్ ట్రాన్స్ ప్లాంటేషన్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ మూవీ రానున్నట్లు వీడియోతో స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ సర్జరీ వల్ల మనుషుల లైఫ్ టైమ్ పెంచొచ్చు అనే విషయం క్లియర్‌గా తెలుస్తుంది. అయితే ఈ సర్జరీ వల్ల మంచి వాళ్లు చనిపోకుంటే ఓకే, కానీ హిట్లర్ లాంటి ఉన్మాదులు ఈ సర్జరీని మిస్‌యూస్ చేసుకోవడానికి చనిపోకుండా ఉండి పోతే ప్రపంచానికి ఎంత ప్రమాదం అనే డైలాగ్ సినిమాపై మరింత ఆసక్తి రెకెత్తిస్తుంది. ఈ ఒక్క వీడియోతో సినిమాపై ఎక్కడ లేని అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాను మరింత గ్రాండ్‌గా రూపొందించినట్లు వీడియో చూస్తే తెలుస్తుంది. ఈ సినిమాకు నిర్మాత, ఎడిటర్, మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ ఆంటోనియే కావడం విశేషం. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సమ్మర్‌లో రిలీజ్ కానుంది. గతేడాది మలేషియాలో ఈ సినిమా షూటింగ్ చేస్తుండగా విజయ్ ఆంటోని తీవ్రంగా గాయపడ్డారు. ఓ బోట్ సీన్ షూట్ చేస్తుండగా విజయ్ ఆంటోనీకి ప్రమాదం జరిగింది. ముఖానికి దెబ్బలు తగలడంతో పళ్లు, దవడ ఎముకలు విరిగిపోయాయి. దీంతో ఆయన్ను మలేసియాలోని కౌలాలంపూర్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఇక అక్కడి నుంచి చెన్నై తీసుకొచ్చి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన పూర్తిగా కోలుకుని ఇటీవలే షూటింగ్ కూడా మొదలుపెట్టారు.

# అల్లు అర్జున్ పెద్ద మనసు

### అభిమాని తండ్రి వైద్యానికి ఆర్థిక సాయం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా తన అభిమాని పట్ల గొప్ప మనసు చాటుకున్నాడు. ఓ అభిమానికి బన్నీ ఆర్థిక సహాయం చేశాడు. అర్జున్ కుమార్ అనే ఓ వీరాభిమాని తండ్రి ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్నారని తెలుసుకొని బన్నీ ఆయనకు వైద్యం చేయించాడు. సర్జరీకి దాదాపు రూ.2 లక్షల కావాల్సి ఉండగా.. వారికి అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో కొందరు బన్నీ అభిమానులు అర్జున్ కుమార్ తండ్రి పరిస్థితిని సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ విషయం బన్నీ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాడు.



దీనిపై పలువురు నెటీజన్‌లు బన్నీను ప్రశంసిస్తున్నారు. అన్న నాకు నా కుటుంబానికి అండగా ఉన్నందుకు జీవితాంతం మీకు రుణపడి ఉంటా అంటూ అర్జున్ కుమార్ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. ఇక గతంలోనూ బన్నీ తన ఫ్యాన్స్‌కు ఎన్నో సార్లు అండగా ఉన్నాడు. ఇక బన్నీ సినిమాల విషయాల విషయానికొస్తే.. ప్రస్తుతం పుష్ప-2 షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ సంస్థ నిర్మిస్తుంది.



## వి.జె.సన్నీహీరోగా వినోద ప్రధాన చిత్రం

వి.జె.సన్నీహీరోగా నూతన చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. వినోదం ప్రధానంగా సాగే ఈ చిత్రాన్ని టెక్సాస్‌కు చెందిన ఫుల్ మూన్ ప్రొడక్షన్స్ అనే నూతన సంస్థ నిర్మించనుంది. శివన్నారాయణ, శైలజ ప్రియ, సప్తగిరి, రేఖ కీలక పాత్రల్లో కనిపిస్తారు. సంజయ్' ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. వి. జయశంకర్ దర్శకత్వ పర్యవేక్షణలో చక్కని కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందనుంది. నిర్మాతలు మాట్లాడుతూ 'పూర్తి వినోదాత్మకంగా సాగే చిత్రమిది. రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి అత్యంత త్వరగా షూటింగ్ పూర్తి చేయాలను కుంటున్నాం. హంట్ ఫర్ మింట్ సంస్థ కూడా మాతో భాగ్వాములుగా కలవడం మరింత బలం చేకూరింది. త్వరలో టైటిల్ ప్రకటిస్తాం అని అన్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీః శ్రీనివాస్ రెడ్డి, ఎడిటర్. కార్తీక్ శ్రీనివాస్, సంగీతంః మదీన్; ఆర్ట్ డైరెక్టర్ రాజీవ్ నాయర్, నిర్మాణంః ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్



## ప్రభాస్‌తో మరోమారు రాధాకృష్ణ సినిమా

ప్రభాస్ కెరీర్‌లోనే అతిపెద్ద డిజాస్టర్‌గా రాధేశ్యామ్ మిగిలింది. అయితే ప్రభాస్ మాత్రం ఇంకా రాధాకృష్ణపై నమ్మకంతోనే ఉన్నాడట. అందుకే తన స్వంత బ్యానర్ అయిన యూవీ క్రియేషన్స్‌లో మరో సినిమాకు చాన్స్ ఇచ్చినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా తన బెస్ట్ ఫ్రెండ్ గోపిచంద్‌ను హీరోగా పెట్టి ఓ భారీ బ్జడెట్ సినిమా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా స్టార్ట్ అయ్యాడట. రేపో మాపో దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని టాలీవుడ్ మీడియాలు తెలుపుతున్నాయి. అంత పెద్ద డిజాస్టర్ ఇచ్చాన కానీ ప్రభాస్ మరో చాన్స్ ఇచ్చాడంటే రాధాకృష్ణపై ఎంత నమ్మకం పెట్టుకున్నాడో తెలుస్తుంది.ఇక గోపిచంద్ ప్రస్తుతం 'రామబాణం' పూర్తి చేసే పనిలో ఉన్నాడు. శ్రీవాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను వేసవిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక గతకొన్నేళ్లుగా గోపిచంద్‌కు హిట్టే కరువైంది. 2014లో వచ్చిన 'లౌక్యం' తర్వాత ఆ స్థాయి హిట్టు మరోటి పడలేదు. మధ్యలో 'జిల్', 'సీటిమార్' వంటి సినిమాలు బాగానే ఆడినా కమర్షియల్‌గా భారీ హిట్లు సాధించలేకపోయాయి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com